Dwaraka

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/


మంగళవారం • 23 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 176 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad




తల్లిపట్ల, సంస్కృతి పట్ల గౌరవం, భక్తి భావం పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమ్మకు వందనం కార్యక్రమం ప్రారంభించింది. స్థానిక 4వ వార్డు పరిధిలో గల చంద్రం పాలెం హైస్కూల్లో తల్లులకు వందనం చేస్తున్న విద్యార్థులు. అలాగే బాలాజీ నగర్‌లోని ఓ పాఠశాలలో విద్యార్థులు అమ్మకు వందనం అని అక్షర రూపంలో కూర్చొని అందర్నీ ఆకట్టుకున్నారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

సిటీ టాపర్స్




విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : జన్మభూమి కార్యక్రమాన్ని సమర్ధవంతగా అమలు చేసే విషయంలో విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పెతకంశెట్టి గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ 'ఏ ప్లస్' ర్యాంకు దక్కించు కున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకో వడంతో పాటుగా, సంక్షేమ పథకాలను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టింది. పది రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్వయంగా పాల్గొన్నారు. జన్మభూమిలో భాగంగా కేవలం ప్రజల వద్దకు వెళ్లడం మాత్రమే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయడం, మహిళలకు పోటీలు నిర్వహించడం, సంక్రాంతి సంబరాలు జరిపించడం వంటి అనేక కొత్త అంశాలను ఈ ఏడాది జన్మభూమిలో చేర్చారు. వాటన్నింటినీ సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను పైన పేర్కొన్న ఎమ్మెల్యేలకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఏ ప్లస్ ర్యాంకు అందించారు. దాంతో ఆయా నియోజకవర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వెనుకబడిన మంత్రులు ..

నగర ఎమ్మె ల్యేలతో పోలిస్తే జిల్లా లో ఉన్న ఇద్దరు మం త్రులు వెనుక పడిపోయారు. ఒక రకంగా చెప్పాలంటే జన్మభూమిని నిర్వహించే విషయంలో వాళ్లు ఎమ్మెల్యేల ముందు ఓడిపోయారు. మంత్రులు గంటా, అయ్యన్న ఇద్దరికీ ఏ ర్యాంకు మాత్రమే వచ్చింది. ఏ ప్లస్ క్యాటగిరీ రావాలంటే 90 శాతానికి మించి మార్కులు పడాలి. ఏ క్యాటగిరీ అంటే 70 నుంచి 90శాతం వరకు ఎన్ని మార్కులైనా రావచ్చు. ఈ తరుణంలో మంత్రి హోదాలో ఉన్న ఇద్దరూ ఎమ్మెల్యేల కంటే నీరసంగా జన్మభూమిని నిర్వహించడం గమనార్హం.



వెలగపూడి రామకృష్ణ, ఎమ్మెల్యే, విశాఖ తూర్పు | పెతకంశెట్టి గణబాబు, ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమం | పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, గాజువాక

మాడుగులకు బి, చోడవరానికి సి...

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గానికి బి ర్యాంకు లభించింది. టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ప్రస్తుతం మిగతా 2లో ▶

ఎక్కడికక్కడే మహిళా ఫిర్యాదు కమిటీలు



వెకిలిచేష్టలు కూడా మహిళా వేదింపులే

మహిళా కమీషన్ సభ్యురాలు శ్రీవాణి

న్యూస్‌లీడర్ @ విశాఖ సిటీ

విద్యాలయాలు, ఐటీసెంటర్లు, షాపింగ్ మాల్స్, ఇలా ప్రతిచోటా అంతర్గత మహిళా మిగతా 2లో ▶

వన్య మృగాల గణన ప్రారంభం

అడవుల నరికివేతతో ఊళ్లలోకి వన్యప్రాణులు



శ్రీకాకుళం,న్యూస్‌లీడర్: స్వప్రయోజనాల కోసం మనుషులు అడవులను హరిస్తూపోతూండడంతో అడవుల విస్తీర్ణం నానాటికీ క్షీణిస్తోంది. దీంతో అడవులలో ఉండవలసిన మృగాలు గ్రామాల్లోకి చొరబడిన సంఘటనలు ఇటీవల కాలంలో తరచుగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఏనుగులు గుంపులు గుంపులుగా పొలాల్లోకి చొరబడి పంటలను నాశనం చేస్తున్న ఘటనలు శ్రీకాకుళం జిల్లాలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క ఏనుగుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిపోతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. సుమారు 11 ఏళ్ళ క్రితం ఒడిశా అడవుల నుంచి 9 ఏనుగులు ఆంధ్రా ప్రాంత అడవుల్లోకి వచ్చినట్టు రికార్డుల్లో నమోదయ్యింది. ఐతే వాటి సంఖ్య ప్రస్తుతం 4 కి తగ్గినట్టు తెలుస్తోంది. మరోపక్క జింకలను కూడా వీధి కుక్కలు వేటాడి చంపుతున్నట్టు తరచుగా కేసులు నమోదవుతున్నాయి. జిల్లాలో ఉన్న మిగతా 2లో ▶

పెద్దోళ్లు పైపైకి లేనోళ్లు పాతాళానికి

దేశంలో 73శాతం సంపద ఒక్క శాతం మంది వద్దే

ఆర్ధిక అసమానతలకు ఇది నిదర్శనం



దావోస్: భారత్‌లో గల మొత్తం సంపదలో ఎక్కువ భాగం అత్యంత ధనవంతులైన కొద్ది మంది వద్దే కేంద్రీకృతమై ఉందని ఓ సర్వే వెల్లడించింది. గత ఏడాది భారత్‌లో జరిగిన సంపద సృష్టిలో 73శాతం కేవలం ఒక్క శాతం మంది వద్దే పోగుపడిందని ఆక్స్‌ఫామ్ సర్వే తెలిపింది. దేశంలో ఆర్ధిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఒక్క శాతం మిగతా 2లో ▶



పవన్ యాత్ర మొదలైంది

వీరతిలకం దిద్దిన భార్య లెజ్నేవా




న్యూస్‌లీడర్ @ ప్రత్యేక ప్రతినిధి

ప్రజా యాత్రకు బయలుదేరిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఆయన భార్య అన్నా లెజ్నేవా వీరతిలకం దిద్దారు. హిందూ సంప్రదాయం ప్రకారం హారతి ఇచ్చి సాగనంపారు. సోమవారం హైదరాబాద్‌లోని నివాసం నుంచి పవన్ కొండగట్టు(కరీంనగర్ జిల్లా)కు పయనమయ్యారు. దాదాపు 50 వాహనాల్లో వందలమంది అభిమానులు, జనసేన కార్యకర్తలు ఆయనను అనుసరించారు. కొండగట్టులో ప్రత్యేక పూజల అనంతరం ఆయన తన యాత్ర ఉద్దేశాన్ని వివరించనున్నారు. పవన్ యాత్రకు బయలుదేరనున్న నేపథ్యంలో మిగతా 2లో ▶

రాఘువేంద్రుడిని టీటీడీ ఛైర్మన్ పదవి వరించేనా..?


న్యూస్‌లీడర్ @ అమరావతి



దర్శకేంద్రుడిగా పేరుగాంచిన కె.రాఘవేంద్రరావుకు తిరుమల తిరుపతి దేవస్థానం పదవి దాదాపు ఖరారైనట్లే అనిపించినప్పటికీ అవంతరాలు ఎదురవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రివర్గంలోని ఓ మంత్రి తన వియ్యంకుడికి టీడీపీ ఛైర్మన్ పదవి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పట్టుబడుతున్నట్లు మిగతా 2లో ▶

ఉక్కు జూనియర్ ట్రైనీ పరిక్ష నిర్వహణపై అభ్యర్థుల్లో ఆందోళన

న్యూస్‌లీడర్ @ గాజువాక



విశాఖ ఉక్కు కర్మాగారం గత సంవత్సరం 2017 జూలై 9వ తేదీన నిర్వహించిన జూనియర్ ట్రైనీ పరిక్షలో జరిగిన అవకతవకలపై రద్దు చేసింది. అప్పటి నుండి అదిగో. ఇదిగో అంటూ సుమారు 6 నెలల పాటు కాలయాపన చేసిన ఉక్కు యాజమాన్యం గతంలో పరిక్ష రాసిన అభ్యర్ధులకు మరళా పరిక్ష నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈనెల 31 నుండి ఫిబ్రవరి నాల్గవ తేదీ వరకూ జరగనున్న జూనియర్ మిగతా 2లో ▶



న్యాయపోరాటంలో తీర్పు వ్యతిరేకంగా వస్తే ఇబ్బంది సార్.. మనమే ముందస్తు ఎన్నికలకు పోదాం..!

కాల్ మనీ దిగదుడుపే

పెందుర్తిలో ఒక కిరాణా వ్యాపారి దారుణం

రూ. 40వేలు అప్పు ఇచ్చి 16లక్షలు కట్టాలంటూ బెదిరింపులు




విశాఖక్రైం, న్యూస్‌లీడర్: కాల్ మనీ కేసులు కూడా దిగదుడుచుకుపోయేలా పెందర్తికి చెందిన ఒక కిరాణా వ్యాపారి దారుణానికి ఒడి గట్టాడు. వేలల్లో అప్పు ఇచ్చి లక్షల్లో వడ్డీ మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | మంగళవారం 23-1-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA



సిటీ టాపర్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఎమ్మెల్యే పదవి అక్కడ వైసీపీ ఆధీనంలో ఉంది. ఈ తరుణంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని బలపరచు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అలా కాకుండా గవిరెడ్డి జన్మభూమి కార్యక్రమాలను నిస్సత్తువగా నిర్వహించడం ద్వారా చంద్రబాబు అనుకున్న లక్ష్యం ఆ నియోజకవర్గంలో నెరవేరలేదనే చెప్పుకోవచ్చు. ఇకపోతే చోడవరం నియోజకవర్గానికి సి ర్యాంకు వచ్చింది. అక్కడి కెఎస్ఎన్ఎస్ రాజు మాతృమూర్తి జన్మభూమి సమయంలోనే మరణించడం వలన ఆయన దీనిపై శ్రద్ధ చూపలేకపోయారు.

ఉక్కు జూనియర్ ట్రైనీ పరిక్ష నిర్వహణపై అభ్యర్థుల్లో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ట్రైనీ పరిక్షను గతంలోలా కాకుండా ఆన్‌లైన్ పరిక్షా విదానం ద్వారా నిర్వహిస్తూ ఉండటంపై అభ్యర్ధుల్లో ఆందోళన మొదలైంది. ఉక్కు కర్మాగారంలో ఇప్పటి వరకూ జూనియర్ ట్రైనీ పరిక్షల విధానాన్ని విశాఖలోనే నిర్వహించిన యాజమాన్యం కొత్తగా ఆన్ లైన్ విధానాన్ని అమలు చేస్తూనే విశాఖనుండి ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో ఉన్న పలు కళాశాలల్లో సెంటర్లు కేటాయించడంతో అభ్యర్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఉక్కు నిర్వాసితుల్లో మరింత ఆందోళన మొదలైంది. గతంలో ఓఎంఆర్ షీట్ ద్వారా పరిక్ష నిర్వహించిన ఉక్కు యాజమాన్యం కొత్తగా ఆన్‌లైన్ విధానంలో జూనియర్ ట్రైనీ పరిక్షను నిర్వహించడం తమకు అన్యాయం చెయ్యాలనే పథకంలో ఒక భాగమైతే ఐతే, తాము పరిక్షరాసే సెంటర్లను వేరే జిల్లాలకు మార్చడం వెనుక ఉక్కు యాజమాన్యం పెద్ద కుట్రను చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉక్కు కర్మాగారానికి విలువైన భూములిచ్చిన తమకు అన్యాయం చెయ్యాలనే ఆలొచలనతోనే ఇలా పరిక్ష విధానంలో పెనుమార్పులు తెస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఐటిఐ చదివిన తమకు కంప్యూటర్ పరిజ్ఞానం లేదని అటువంటి తమకు ఆన్ లైన్ పరిక్ష నిర్వహిస్తున్న తరుణంలో ఉక్కు కార్మిక సంఘాలు పట్టించుకోకుండా ఉక్కు నిర్వాసిత నిరుద్యోగులను గాలికొదిలారని వారు అసహనం వ్యక్తం చేస్తున్నరు. ఎన్నిమార్లు ఉక్కు యాజమాన్యానికి విన్నవించినా తమ అభ్యర్ధనను పట్టించుకునే పాపాన లేదని, కార్మిక సంఘాలు ఉక్కు యాజమాన్యంపై నిర్వాసితుల నిరుద్యోగుల పక్షాన పోరాడక పోవడమే తమకు ఈ దుస్థితి వచ్చిందని కార్మిక సంఘాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్‌లైన్ విధానం ద్వారా జూనియర్ ట్రైనీ పరిక్షను నిర్వహించాలని. తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు ఉక్కు యాజమాన్యాన్ని కోరుతున్నారు. ఇప్పటికే గతంలో పరిక్ష రాసిన అభ్యర్ధులకు ఈ మెయిల్ ద్వారా పరిక్ష జరిగే ప్రాంతం పూర్తివివరాలతో సమాదారాలను అందించడంతో ఉక్కు యాజమాన్య నిరంకుస దోరణిపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉక్కు నిర్వాసితుల నిరుద్యోగులు హెచ్చరిస్తున్నారు. ఉక్కు యాజమాన్యం నిర్ణయం ఏవిధంగా ఉండబోతుందో వేచి చూడాల్సిందే..!

వన్య మృగాల గణన ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

వన్యమృగాల సంఖ్యను నిర్ధారించేందుకు శ్రీకాకుళం జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తమయ్యింది. జాతీయ స్థాయిలో వన్యమృగాలను లెక్కించేందుకు వారం రోజుల కార్యక్రమం ఆదివారం మొదలైంది. వాస్తవానికి ఇది పెద్ద పులులను లెక్కించే కార్యక్రమమే అయినా, అడవుల్లో ఉండే మిగతా జంతువులు, ఔషధ వృక్షాలు, ఇతర జాతులను లెక్కించడం ఇందులో భాగంగా జరగనుంది. శ్రీకాకుళం జిల్లా మొత్తం భౌగోళిక ప్రదేశంలో పర్యావరణ సమతౌల్యతకు 33 శాతం హరిత ప్రాంతం అవసరం కాగా, తాజా లెక్కల ప్రకారం 11 శాతం మాత్రమే ఉంది. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 43 రకాల అడవి జంతువులను లెక్కించడం జరుగుతుందని, వీటికోసం ప్రత్యేక దళాలు రంగంలోకి దిగుతాయని శ్రీకాకుళం డివిజన్ అటవీ అధికారి శాంతి స్వరూప్ స్పష్టంచేశారు. అడవి జంతువుల సంచారాన్ని అనుసరించి, సర్వే ప్రతిరోజూ ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంబం అవుతుందని, జంతువుల పాదముద్రలు, విసర్జకాలను సేకరించి, తద్వారా వాటి జాతిని సంఖ్యను లెక్కిందం జరుగుతుందని ఆయన వివరించారు.

ఎక్కడికక్కడే మహిళా ఫిర్యాదు కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులకమిటీలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేస్తున్నట్లు మహిళా కమీషన్ సభ్యురాలు శ్రీవాణి తెలిపారు.సోమవారం సర్క్యూట్‌హౌస్‌లో మీడియాసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పనిచేసే చోట వేదింపులకు గురవుతున్నారని,తనకు సెక్సువల్ వేదింపులపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయన్నారు.మహిళలపై వెకిలిచేష్టలు చేసే వారిపై కూడా వేదింపులుగా పరిగణించి కేసులు నమోదుచేస్తామన్నారు.ప్రతి సంస్థ ఖచ్చితంగా ఫిర్యాదులకేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ,సంబందిత పోస్టర్‌ను అంటించాలని,లేనిచో 50వేల రూపాయిలు అపరాదరుసుం వసూలుచేస్తామన్నారు.ఫైన్ కట్టాక కూడా ఫిర్యాదుకేంద్రం ఏర్పాటుచేయకపోతే ఆర్గనైజేషన్‌గుర్తింపు రద్దు చేస్తామన్నారు.ఈవిషయమై ఉత్తరాంధ్రా జిల్లాల కలెక్టర్లుకు లేఖలు రాశామన్నారు.ప్రతి కమిటీలో నలుగురు సభ్యుల బృందం వుంటుందన్నారు.మండలకేంద్రాల్లో కలెక్టర్లచే నియమించబడిన నోడల్ అధికారి పర్యవేక్షణలో కమిటీ వుంటుందన్నారు.వేదింపులకు గురిఅవుతున్న ప్రతి మహిళా ఈకమిటీద్వారా ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా వుంచుతామన్నారు.సెక్సువల్ వేదింపులకు గురౌతూ ఉద్యోగాలు చేయనక్కర్లేదని,రాజ్యాంగం మహిళలకోసం పొందుపరిచిన హక్కులను వినియోగించుకోవాలన్నారు.దేశంలో ప్రతి 30సెకెన్లకు ఒకవేదింపుల చర్య,ప్రతి 10నిముషాలకు ఒక 498 కేసు నమోదుచేయబడుతోందని ఆవేధన వ్యక్తంచేశారు.మహిళాభివృద్ధి బట్టే దేశపురోగతి ఆధారపడివుంటుందని బిఆర్ అంబేడ్కర్ చెప్పినమాటలను గుర్తుచేశారు.ఈవిషయమై మహిళలలో అవగాహన పెంచేందుకు జిల్లాస్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాలీగల్‌సెల్‌అథారటీ సభ్యురాలు సి ఉమాదేవి,డొమస్టిక్‌వయొలెన్స్ కౌన్సిలర్ జ్యోతిలత,సెంటర్‌అడ్మినిస్ట్రేటర్ వన్‌స్టాప్‌సెంటర్ పద్మావతి,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్‌అధికారి సత్యన్నారాయణ పాల్గొన్నారు.

కాల్ మనీ దిగదుడుపే

(మొదటి పేజీ తరువాయి)

గుంజుకున్నాడు. ఇప్పుడేమో తిరిగి దాదాపు 16 లక్షల రూపాయల బకాయి ఉందంటూ వేరే వ్యక్తితో లాయర్ నోటీసు పంపాడు. దీనిపై బాధితుడు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాని ప్రకారం సుజాతనగర్ టీహెచ్‌పీపీ కాలనీకి చెందని ఎం.వి.గోపాల స్వామి అనే వ్యక్తి పెందుర్తికి చెందిన కిరాణా వ్యాపారి కె.ముత్యాలనాయుడు వద్ద నుంచి 2011 సంవత్సరంలో 40వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు. దానికి నెలకు నూటికి 9 రూపాయల వడ్డీ విధించాడు ముత్యాలనాయుడు.అంతే కాకుండా గోపాలస్వామి నుంచి ఖాళీ ప్రాంసరీ నోట్‌లు, ఖాళీ చెక్కులు తీసుకున్నాడు. రుణం తీసుకున్న తర్వాత స్థోమత లేని కారణంగా చాలా సందర్భాల్లో గోపాలస్వామి వడ్డీ చెల్లించలేకపోయేవాడు. ఈ తరుణంలో 2013 సంవత్సరానికి వడ్డీ బకాయిలతో కలిపి మొత్తం 6లక్షల రూపాయల రుణం ఉందని ముత్యాలనాయుడు చెప్పాడు. తర్వాత గోపాలస్వామి నాలుగు లక్షల రూపాయలను ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా తీర్చేశాడు. ఆ తర్వాత కూడా ఇంకా రెండు లక్షల రూపాయల రుణం ఉందని చెప్పడంతో ఆయన సంశయంలో పడిపోయాడు. ఖాళీ పత్రాలు ఇవ్వడం తెలిసినా పరిస్థితుల దృష్ట్యా ఇవ్వక తప్పలేదని ఆయన చెబుతున్నాడు. ఇప్పుడు అవే తన పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇటీవలి కాలంలోనే తాను వి. వెంకట రమణ అనే వ్యక్తికి 11లక్షల రూపాయల అప్పుతో పాటుగా, 6లక్షల రూపాయల చెక్ బౌన్స్ కేసుకు సంబంధించి లాయరు నోటీసు అందిందన్నారు. అయితే వెంకట రమణ అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదని చెబుతున్నారు. ఒక్క ముత్యాలనాయుడుకు తప్పితే వేరెవ్వరికీ తాను ఖాళీ ప్రాంసరీ నోట్లు, చెక్కులు ఇవ్వలేదంటున్నాడు. ఇప్పుడు తనకు లాయరు పంపిన ప్రాంసరీ నోటు, చెక్కు ముత్యాలనాయుడే ఆ వ్యక్తికి ఇచ్చి తప్పుడు కేసు వేయించి ఉంటాడనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నాడు. ఆ చెక్కులు ఎలా వచ్చాయి ? ఏం జరిగింది ? అనే దానిపై విచారణ చేసి తనకు న్యాయం చేయాలని ఆయన పోలీసులను కోరుతున్నాడు.

స్విట్జర్లాండ్ చేరుకున్న చంద్రబాబు బృందం

జ్యూరిచ్: దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం జ్యూరిచ్ చేరుకుంది. పర్యటనలో భాగంగా జ్యూరిచ్-అమరావతి నగరాల మధ్య సిస్టర్ సిటీ ఒప్పందం, హిటాచీ సంస్థ, ఫ్రాన్‌హోఫర్ అసోసియేషన్‌తో మూడు వేర్వేరు ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. పలు అంతర్జాతీయ సంస్థల సీఈవోలు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో సమావేశమం కానున్నారు. రేపు (23వ తేదీ) ఏపీ లాంజ్‌లో ప్రధాని నరేంద్రమోదీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ఆహార భద్రత- వ్యవసాయ రంగం భవిష్యత్తు, ఏపీలో సహజసాగు విధానాల ద్వారా వ్యవసాయంలో తీసుకొచ్చే మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు ప్రసంగించనున్నారు. మంత్రులు యనమల రామకృష్ణుడు, నారా లోకేష్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, వ్యవసాయ సలహాదారు విజయ్‌కుమార్, ఈడీబీ సీఈవో కృష్ణకిషోర్, ఉన్నతాధికారులు సాయిప్రసాద్, సాల్మన్ ఆరోఖ్యరాజ్ తదితరులు ముఖ్యమంత్రి బృందంలో ఉన్నారు. ఈ బృందం నాలుగు రోజుల పాటు అక్కడ పర్యటించి ఈ నెల 26న అమరావతికి తిరిగి రానుంది.

రాఘువేంద్రుడిని టీటీడీ చైర్మన్ పదవి వరించేనా..?

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. దీంతో సీఎం దోలాయానమానంలో పడినట్లు తెలుస్తోంది. ఇటీవల రాఘవేంద్రరావు కూడా అమరావతి వచ్చి సీఎం చంద్రబాబును కలిశారు. అయితే ఈ అంశంపై రాఘవేంద్రరావుకు సీఎం ఎటువంటి ప్రామిస్ చేయలేదని తెలుస్తోంది. అయితే ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రకటించిన నంది అవార్డులలో కొంతమంది సినీ ప్రముఖులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. పక్షపాతంగా అవార్డుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. సినీ పరిశ్రమను అమరావతికి రప్పించాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తుంటే ఈ అవార్డుల ప్రకటన ఎదురుదెబ్బలా మారింది. ఈ క్రమంలోనే సినీ పరిశ్రమకు పెద్దమనిషి అయినా దర్శక దిగ్గజం రాఘవేంద్రరావుకు టీటీడీ చైర్మన్ పదవి కట్టబెడితే సినీ పరిశ్రమ నుంచి మద్దతు లభిస్తోందని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ పదవిపై మంత్రి నుంచి మరో ఆబ్లిగేషన్ కూడా రావడంతో చంద్రబాబు ఒకటి మాత్రమే ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీటీడీ బోర్డు సభ్యుడగా పనిచేసిన రాఘవేంద్రరావుకు చైర్మన్ పదవిని ఇవ్వడం కన్నా బీసీలకు ఇవ్వాలన్న భావన కూడా చంద్రబాబు మదిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

పవన్ యాత్ర మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ఆయన ఇంటివద్ద ఆదివారం రాత్రి నుంచే హడావిడి కనిపించింది. సోమవారం ఉదయానికే పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. రష్యన్ జాతీయురాలైన లెజ్నేవా.. తెలుగుదనం ఉట్టిపడేలా దుస్తులు ధరించారు. సంప్రదాయబద్ధంగా హారతి ఇచ్చి, బొట్టుపెట్టి భర్తను సాగనంపిన దృశ్యాలు చూసి అభిమానులు కేరింతలు వేశారు. యాత్ర ఇలా.. : జనసేన పార్టీ కీలక నేత హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కొండగట్టు నుంచి ప్రారంభమయ్యే పవన్ యాత్ర మూడురోజులపాటు సాగనుంది. 23న ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన జనసేన కార్యకర్తలతో సమావేశం, 24న కొత్తగూడెం నుంచి ఖమ్మంకు ర్యాలీ, అదేరోజు వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల కార్యకర్తలతో భేటీ కానున్నారు.

గుజరాత్ పేలుళ్ల కీలక సూత్రధారి అరెస్టు



ఢిల్లీ: ఇండియన్ ముజాహిదీన్‌కు చెందిన మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది, గుజరాత్ వరుస పేలుళ్ల కీలక సూత్రధారి అబ్దుల్ సుబాన్ ఖురేషీని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. గత కొంతకాలంగా మారు పేరుతో అజ్ఞాతంలో ఉంటున్న ఖురేషీని ఢిల్లీ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిషేధిత సిమి సంస్థతో సంబంధాలు కలిగిన ఖురేషి.. 2008లో గుజరాత్‌లో చోటుచేసుకున్న వరుస పేలుళ్లలో ప్రధాన నిందితుడని పోలీసులు తెలిపారు. ఖురేషి బాంబులు తయారుచేయడంలో దిట్ట. గుజరాత్‌తో పాటు ఢిల్లీ, బెంగళూరులలోనూ అతడు బాంబు దాడులకు పాల్పడినట్లు కేసులు ఉన్నాయి. భారత బిన్‌లాడెన్‌గా పేర్కొనే ఖురేషీని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చింది. అయితే గత కొంతకాలంగా ఖురేషి కాసిమ్ అనే పేరుతో ఢిల్లీలో నివసిస్తున్నాడు. ఎట్టకేలకు నేడు పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కాగా.. 2008లో గుజరాత్‌లో భీకర ఉగ్రదాడి జరిగింది. అహ్మదాబాద్, సూరత్‌లో దాదాపు 27 బాంబులను ఉగ్రవాదులు వరుసగా పేల్చేశారు. ఈ ఘటనలో 56 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 200 మందికి పైగా గాయపడ్డారు.

ఆచార్య ఎన్‌జీ రంగా వర్సిటీలో కిసాన్ మేళా



అమరావతి : ఆచార్య ఎన్‌జీ రంగా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళాను ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. అపరాల భవనం, పురుషుల హాస్టల్ భవనం, ఉమెన్స్ హాస్టల్ భవనాలను మంత్రి శంకుస్థాపన చేశారు. రైతులకు ట్రాక్టర్లు, ఇంజన్లు, వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పుల్లారావు, ఎమ్మెల్యేలు రావెల కిశోర్‌బాబు, ధూళిపాళ్ల నరేంద్ర, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దోళ్లు పైపైకి లేనోళ్లు పాతాళానికి

(మొదటి పేజీ తరువాయి)

మంది వద్ద దేశంలోని 73శాతం సంపద ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా దాదాపు 67కోట్ల మంది భారతీయుల సంపద కేవలం ఒక్క శాతమే పెరగడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా సృష్టించిన మొత్తం సంపదలో 82శాతం ధనివంతులైన కేవలం ఒక్క శాతం మంది వద్దకు చేరిందని సర్వే తెలిపింది. కాగా సుమారు 3.7బిలియన్ల మంది ప్రజలకు వారి సంపాదనలో ఏమాత్రం వృద్ధి లేదట.దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థికవేత్తల సదస్సులో ఆక్స్‌ఫామ్ సర్వేను నిశితంగా పరిశీలించనున్నారు. ప్రపంచాధినేతలు తమ చర్చల్లో ఆర్థిక, లింగ అసమానతల గురించి ప్రధానంగా మాట్లాడనున్నారు.

గత ఏడాది ఆక్స్‌ఫామ్ సర్వేలో భారత్‌లో ఒక్క శాతం మంది ధనికుల వద్ద దేశంలోని సంపదలో 58శాతం కేంద్రీకృతమైందని, ప్రపంచవ్యాప్తంగా సంపదలోని 50శాతం సంపద కొందరి వద్దే పోగుపడినట్లు తేలింది. ఇలా ధనికులు మరింత ధనవంతులవుతుండగా.. పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా మారుతున్నారు.సర్వే ప్రకారం.. భారత్‌లోని ఒక్క శాతం ధనికుల సంపద 2017లో రూ.20.9లక్షల కోట్లు పెరిగింది. ఇది దాదాపుగా ఓ ఏడాది కేంద్ర బడ్జెట్‌తో సమానం. 2017లో భారత్‌లో లక్షాధికారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2010 నుంచి భారత్‌లో బిలియనీర్ల సంపద ఏడాదికి సగటున 13శాతం పెరిగిందట. సాధారణ ఉద్యోగి సందపతో పోలిస్తే ఇది ఆరు రెట్లు ఎక్కువ. భారత్‌లో ఓ ప్రముఖ కంపెనీలో అధిక వేతనం తీసుకునే ఎగ్జిక్యూటివ్ ఏడాదిపాటు సంపాదించినన మొత్తం గ్రామీణ ప్రాంతంలో కనీస వేతనం తీసుకునే ఓచిన్న ఉద్యోగి సంపాదించడానికి దాదాపు 941 ఏళ్లు పడుతుందని సర్వే తెలిపింది. ఇదే అమెరికాలో అయితే ఓ ప్రముఖ కంపెనీ సీఈఓ ఒక్క రోజు తీసుకునే వేతనాన్ని.. సాధారణ ఉద్యోగి సంపాదించడానికి ఏడాది పడుతుందట.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

23న ఆహార కమిషన్ ప్రాంతీయ సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ఆహార కమిషన్ ప్రాంతీయ సదస్సు ఈ నెల 23న కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు ఎలీటీ. వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి జరిగే ఈ సదస్సులో ఐటీడీఏ ప్రాజెక్టు, పౌరసరఫరాల విభాగం, ఐసీడీఎస్ ప్రాజెక్టు, జిల్లా విద్యాశాఖ, గిరిజన సహకార సంస్థల నుంచి అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ, అంగన్‌వాడీల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం తదితర విషయాలపై సమీక్ష జరగనుందని తెలిపారు.

విశాఖపట్నం
మంగళవారం 23-1-2018

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ


క్యూలో కూర్చున్న అర్జీదారులు


అర్జీలు స్వీకరిస్తున్న జేసీ -2, డీఆర్వో

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు కోసం అర్జీదారులు బారులు తీరారు. ఫిర్యాదుదారుల వినతులను జెసీ 2 డాక్టర్ ఎ. శిరీషా, డీఆర్‌ఓ సి. చంద్రశేఖర్ రెడ్డిలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలు, పెన్షన్, ఇళ్ళస్థలాల అర్జీలు, రేషన్ కార్డులు, వంటి సమస్యలపై అర్జీదారులు అధికారులుకు ఫిర్యాదులను అందజేశారు. మధురావాడకు చెందిన ఒమ్మిఅచ్చియమ్మ అనే 70ఏళ్ళ వృద్ధురాలు తనకు ప్రభుత్వం అందిస్తున్న వెయ్యి రూపాయాల పెన్షన్ కోసం మధుర వాడ నుండి ప్రస్తుతం వుంటున్న ఉషోదయ జంక్షన్ నుండి వెళ్తున్నానని, తనకంటూ వున్న ఇద్దరూ కుమారులు చనిపోయారని, ఏ దిక్కు కూడ లేదని విలపించింది. జేసీ 2 శిరీషా సంబంధిత అధికారికి ఆదేశించి సమస్యను అక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

27న నిరవధిక సమ్మెకు దిగుతాం

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ


ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా వున్న తమ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎస్ఎస్ మూర్తి డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి సోమవారం 3వ రోజు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఈ నెల 20వ తేది నుండి దీక్షలు జరుగుతున్నాయన్నారు. విద్యుత్ విభాగాలు ఈయిన ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో సుమారు 23వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు గత రెండు దశాబ్దాలుగా అతి తక్కువ వేతనాలకి పనిచేస్తున్నారు. కార్మిక చట్టాల అమలుకు నోచుకోకుండా, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమానవేతనం నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తెలంగాణ రాష్ట్రం మాదిరిగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. జేఏసీ కన్వీనర్ యస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగికి, డిపార్ట్‌మెంట్ ఉద్యోగికి ఇచ్చే జీతంలో 10రెట్లు తేడా వుందని, దీని వల్ల తీవ్ర అసమానతలు, అంటరాని తనాన్ని ప్రభుత్వమే పెంచిపోషిస్తుందని దుయ్యబట్టారు. జనవరి 27వ తేది నుండి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డి. చంద్రశేఖర్, ఆర్వేఎస్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం

లక్షలు కాజేసిన నకిలీ కమాండర్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ మహేష్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: హిందుస్థాన్ పెట్రోలియం కార్పోషన్ సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షలు కాజేసిన వ్యక్తిని ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. విశాలాక్షినగర్ లో నివసిస్తున్న బొట్టా భ్రువన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి, కిలపర్తి సందర్ఫ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. భ్రువన్ కుమార్‌కు మరో స్నేహితుడి ద్వారా ఎంవీపీ కాలనీకి చెందిన కిలపర్తి సందర్ఫ్‌తనను తాను నేవల్ కమాండర్ గా పరిచయం చేసుకున్నాడు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ముందుగా రూ. లక్ష కాజేశాడు. భ్రువన్‌కుమార్ తో పాటు తరుణ్‌కుమార్ అనే మరో వ్యక్తి కూడా సందర్ఫ్‌కు రూ. లక్ష ఇచ్చాడు. వీటితో పాటు వారిద్దరి సర్టిఫికెట్లను కూడా సందర్ఫ్ తీసుకున్నాడు. తరువాత ఇద్దరికీ హెచ్‌పీసీఎల్ సంస్థ నుంచి ఉద్యోగాలు ఖరారు చేస్తూ ఉత్తరాలు అందాయి. తీరా హెచ్‌పీసీఎల్ కి వెళ్ళాక అవి నకిలీ ఉత్తరాలని తెలిసింది. దీంతో వీరిద్దరు ఎంవీపీ పోలీసులను ఆశ్రయించారు. సందర్ఫ్ తన దగ్గర మొత్తం రెండు లక్షలు, తన స్నేహితుడు తరుణ్‌కుమార్ వద్ద రూ లక్షా యాభై వేలు కాజేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇవే కాకుండా సందర్ఫ్ జాలారిపేటకు చెందిన మరో వ్యక్తి వద్ద కూడా డాక్‌యార్డులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సుమారు రెండు లక్షలు కాజేసినట్టు తెలిసింది. భ్రువన్ కుమార్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన అనంతరం సందర్ఫ్ మోసం చేసినట్టు రుజువైందని, అతనిని ఈ నెల 21న అరెస్టు చేసి, 22న రిమాండుకు పంపామని ఎంవీపీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. సంతోష్ తెలిపారు.

వైద్య రంగంలో రోల్ మోడల్‌గా విశాఖ

- ఘనంగా మెడాల్ ప్రారంభం
- మంత్రి గంటా శ్రీనువాస్‌రావు


మెడాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గంట

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వైద్యరంగంలో విశాఖపట్నం రోల్‌మోడల్‌గా వుంచేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని మానవ వనరుల శాఖ మంత్రి గంటాశ్రీనువాసన్‌రావు అన్నారు. కలెక్టర్ కార్యాలయం దరి మెడ్‌ఆల్ డయోగ్నస్టిక్ సెంటర్‌ను మంత్రి గంటా ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరై ఎక్స్‌రే విభాగాన్ని ప్రారంభించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిటీ ఆఫ్ డెస్టీ, స్మార్ట్ సిటీ విశాఖలో ఇటువంటి అధునాతన సెంటర్‌లు రావడం ఇక్కడ ప్రజలకే కాకుండా ఉత్తరాంధ్ర వారికి ఉపయోగపడుతుందన్నారు. సాధరణ ధరలతో అన్ని వైద్యపరీక్ష లు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను వైద్య పరంగా ముందుకు తీసుకు వెళ్ళేందుకు వేల కోట్లు బడ్జెట్ కేటాయించి పెద్దపీట వేశారన్నారు. మహిళలు, చిన్నపిల్లల మరణాలు నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో మెడాల్ అందిస్తున్న సేవలు అభినంద నీయమన్నారు. పేదలకు ఖరీదైన పరీక్షలు చేయించుకునే విధంగా మూడోవ బ్రాంచ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. దావాస్ అవార్డు సాధించి, అందరి మన్నలను పొందతున్నారని వెల్లడించారు. ఇలానే మంచిసేవలు ప్రజలకు అందించాలని కోరారు. మెడ్‌ఆల్ సెంటర్ల అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆరోగ్యపరంగా అన్నివిభాగాలు చూసుకుంటే విశాఖ టాప్‌లో వుందన్నారు. టెస్టులు, శాంపిల్స్ తదితర వైద్యపరంగా రోగులు ఇతర దేశాలుకు గాని, బయట ప్రాంతాలుకు వెళ్ళకుండా అన్ని ఇక్కడే దొరికేవిధంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రజలకు అందుబాటు ధరల్లో మంచి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు హరికుమార్, సేల్స్ అండ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ జె. పవన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణా మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విద్యార్థులను ప్రయోజకులుగా తయారుచెయ్యడమే తమ లక్ష్యమని శ్రీకృష్ణావిద్యామందిర్ ఏవో తులసీ సూర్యప్రకాష్ తెలిపారు సోమవారం వసంతపంచమి పురస్కరించుకుని లలితానగర్ శ్రీకృష్ణా ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు. విద్యార్థుల క్షేమం దృష్ట్యాహెూమం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయవిద్యాకేంద్రం అనుసందాన పాఠశాలలైన శ్రీకృష్ణా విద్యామందిర్‌లు రాష్ట్రవ్యాప్తంగా 34పాఠశాలలు వున్నాయని ఈరోజు అన్ని పాఠశాలల్లో ఈకార్యక్రమమం నిర్వహిస్తున్నామన్నారు.దీనిలో భాగంగా ఈ పాఠశాలలో కూడా నిర్వహించామన్నారు.సరస్వతీదేవీ పుట్టినరోజు కావడంతో ఈ రోజు తొలిసారిగా అక్షరాలు దుద్దితే వారి జీవితం ఉన్నతశిఖరాలకు చేరుకుంటుందని నమ్మకమన్నారు.ఏదైనా పని మొదలుపెడితే ఓంకారంతో ప్రారంభిస్తామని అలాగే చదువును సరస్వతీదేవీ పూజతో మొదలుపెడితే మంచి జరుగుతోందన్నారు.అక్షరాభ్యాసం అనంతరం పిల్లలు శిశువాటికలో చేరుస్తామన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి నాగేశ్వరీదేవీ,పాఠశాల ఇన్‌చార్జ్ మాధవరావు,సిబ్బంది,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.35లక్షలతో అభివృద్ధి పనులు : మంత్రి గంటా

మదురవాడ న్యూస్‌లీడర్ : . జీవీఎంసీ 4వ వార్డు పరిధి చంద్రపాలెం హైస్కూల్‌లో అభివృద్ధి పనులు నిమిత్తం సర్వశిక్షణాభియాన్ నిధులతో సుమారు రూ.35 లక్షలతో పాఠశాలలో ఉన్న పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నియమాలు ఉపయోగించనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనువాసురావు అన్నారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన 'అమ్మకు వందనం' కార్యక్రమాన్నికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాలల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేవేటు పాఠశాలల్లో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విలువన్న అన్ని కోణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు వేసుకు సందుపాయాలు, క్రీడల్లో రాణించేందుకు కావల్సిన వస్తువులపై ప్రత్యేక దృష్టి సాదించి ప్రతీ పాఠశాలల్లో మౌళిక నీ మవాకాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తూ పిల్లలు ఉజ్వల భవిష్యత్తుకు కావల్సిన చర్యలు తీసుకోంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ.కె హరిబాబు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, దాగంటి కోటేశ్వరరావు ఎమ్మెల్సీ శ్రీనువాసునాయదు వుడాపీసి బసంత్ కుమార్, ప్రధాన్యోయులు సర్వ శిక్షా అభియాన్ పిహో శివరామకృష్ణ స్థానిక నేతలు పాల్గొన్నారు

వర్మపై ఐద్వా మహిళల ఆగ్రహం


నిరసన తెలుపుతున్న మహిళలు

గాజువాక, న్యూస్ లీడర్ : సినీ నిర్మాత రాంగోపాల్ వర్మ ఈమద్యకాంలో తెరపైకి ఎక్కించనున్న జిఎస్టీ మూవీని వెంటనే రద్దు చేసుకోవాలని ఐద్వా ఆద్వర్యంలో కూర్మన్నపాలెం కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళలు సత్యవతి, సంతోషం తదితరులు మాట్లాడుతూ దేశ మహిళలను అవమాన పరిచేవిధంగా తీస్తున్న సినిమాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిషేదించేలాగున చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, తదితర మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదల నివారణకు నావంతు కృషి చేస్తా

పీఎం పాలెం ట్రాఫిక్ సీఐ హిమబిందు



మధువాడ న్యూస్‌లీడర్ ప్రజలు సహకారంతో రోడ్డు ప్రమాదల నివారణకు తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ. ఎస్ హిమబిందు అన్నారు. ఇటీవల నగరంలో అంతర్గత బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తు సీఐ రమణను సీసీ లిస్ కు బదిలీ చేయడానికి పీఎంపాలెం ట్రాఫిక్ సీఐగా సిటీ స్పెషల(బాంచ్)(సి.ఎస్.బి) సీఐ విధులు నిర్వర్తిస్తున్న తనకు పీఎంపాలెం ట్రాఫిక్ సీఐగా ఇక్కడకు బదిలీ అయినట్లు అమె తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎంపాలెం సర్కిల్ పరిధిలో ఉన్న సిబ్బంది ప్రజలు సహకారంతో రోడ్డు ప్రమాదాల కొరకు వాహనదారులకు ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రమాదల నివారిణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన పరిధిలో ఉన్న సమస్యలను ఎప్పటికడు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పీఎంపాలెం ఎస్.ఐ ఆర్.కె నర్సింగ్‌రావు ఆనందపురం ఎస్ఐ. ఎస్ సోమరాజు ఆరిలోవ ఎస్.ఐ సురేష్ పలువురు సిబ్బంది ఆమెను కలిసి అభినందించారు

చిత్తశుద్ధి ఉంటే మాట నిలబెట్టుకోండి

ప్రభుత్వానికి మత్స్యకారుల విన్నపం


దీక్ష చేస్తున్న మత్స్యకారులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి చేపట్టిన రిలే నిరాహార దీక్షలుసోమవారం 27వ రోజు చేరుకున్నాయి. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్య, ఆర్థికంగా ఎంతగానో వెనుకబడిన మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చావలిసిన అవసరం వుందన్నారు. వేటలో సరుకు వస్తేనే ఉపాధి అని లేకుంటా పస్తులు గడిపి నిరంతరం ప్రాణాలను పణంగా పేట్టే మత్స్యకారులకు ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు అర్హత వున్న మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దానీలకంఠం, పేర్ల విజయచంద్ర, టీ. శాంతరావు, మూగి సూర్యరావు, రాము, ఫిషింగ్ హార్బర్ నాయకులు పేర్ల బాస్కరరెడ్డి, లండా కృష్ణమూర్తి, బిఎస్‌పీ నాయకులు గంటా పాపారావు, బొడ్డు యల్లాజి, లండా కృష్ణరావు, చిన్నప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెలగపూడిని పదవి నుంచి తొలగించాలి

తూర్పు నియోజక వర్గాన్ని జూదాల అడ్డాగా చేశారు

హైకోర్టు ఆదేశాలు దిక్కరణ చేసిన ఎమ్మెల్యే

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మూర్తి యాదవ్


ఫిర్యాదు చేసేందుకు వెళుతున్న మూర్తియాదవ్

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్ : విశాఖ కీర్తి ప్రతిష్టలు దిగజార్చుతూ, హై కోర్టు ఆదేశాలు దిక్కరణ చేస్తూ తూర్పు నియో జకవర్గాన్ని జూదాలకు అడ్డాగ మార్చిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుపై చర్యలు తీసుకుని పదవీ నుండి తొలగించాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జెసీ 2కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కోళ్ళపం దేలను రాష్ట్ర హైకోర్టు నిషేంధిం చిందని అందరికి తెలిసిన విషయమే నన్నారు. కాని కోర్టును దిక్కరిస్తూ 14 4 సెక్షన్ అమల్లో వున్నప్పటికి మూడురోజులు కూడా పోలిసులు, రెవెన్యూ అధికారులుగాని కన్నెత్తియన చూడకపోవడం శోచనీయమన్నారు. ఆరిలోవ కృష్ణాపురంలో దగ్గరుండి కోళ్ళపందేలాతో పాటు మద్యం సరఫరా, గుండాట, కోతాట వంటి జూదాలు బహిరంగంగా జరిగాయని ఆరోపించారు. అధికార పార్టీ అడ్డుగా పెట్టుకుని ఆరుఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ట్రాక్టర్లుతో చదును చేసి అండగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే ముఖ్య అనచరుడు కంచర్ల సందీప్‌తో పాటు 12 మందిపై విశాఖ రూరల్ తహసీల్దార్ కేసు నమోదు చేసి బైం డోవర్ చేశారన్నారు. అయితే చట్టమం టే ఏ మాత్రం గౌరవం లేకుండా అదే సందీప్ ద్వారా కోళ్ళ పందాలను నిర్వ హించడం పోలిసు, రెవెన్యూ వ్యవస్థను సవాల్ చేయడమేనని అన్నారు. అన్ని ఆదారాలు వున్నాయని, వాటితో న్యాయం జరిగేలా పోలిసు కమిషనర్‌కు, హై కోర్టును కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తూర్పు నియోజకవర్గం నాయకులు బోని శివరామకృష్ణ, పోలిరెడ్డి, బాలరాజు, అప్పారి వెంకట గిరిబాబు, పాల్గొన్నారు.

మా ఇంటిని రక్షించండి


కూలడానికి సిద్ధంగా వున్న ఇల్లు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: దాబాగార్డెన్స్ లీలామహల్ దరి ఎస్‌బీఐ పక్కన గల తనకు ఉన్న ఇంటిని రక్షించాలని పి. రాజేశ్వరరావు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తున్నాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అతని ఇంటికి పక్కనే ఉన్న ఒక స్థల యజమాని అనధికారికంగా సెల్లార్ తవ్వుతున్నాడు. అయితే వంద గజాల స్థలంలో ఆరు అడుగుల గొయ్యి తవ్వడం వలన తమ ఇల్లు పటిష్టత కోల్పోయిందని చెబుతున్నాడు. కాలమ్స్ నిర్మాణం కోసం మరో 5 అడుగులు తవ్వుతారని చెబుతున్నారు. ఇల్లు కూలిపోతుందనే భయంతో తాను జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయగా సదరు స్థల యజమాని వారిని మేనేజ్ చేశాడని ఆరోపిస్తున్నారు. వారి నుంచి చర్యలు లేనందున తాను పోలీసులను ఆశ్రయింగా కొద్ది రోజుల పాటు పనులు నిలిపివేశారన్నారు. ఆ తర్వాత చర్చల కోసం మధ్యవర్తితో కబురు పంపి యజమాని దంపతులు తన ఇంటికి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డారని రాజేశ్వరరావు చెబుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ సెల్లార్ నిర్మాణం అడ్డుకోవడం ద్వారా తమ ఇంటిని రక్షించాలని అతను కోరుతున్నాడు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థులతో డైరెక్టర్ ప్రసాదరావు


విశాఖపట్నం న్యూస్‌లీడర్ : వచ్చెనెల ఫిబ్రవరి విశాఖపట్నం , పోర్ట్ స్టేడియంలో జరుగున్న అంతర్జాతీయ కరాటే పోటీలలో సూపర్ కిక్స్ మర్షల్ ఆర్ట్ విద్యార్థులు ఎంపికైనట్లుగా సంస్థ ఫౌండర్ డైరెక్టర్ సిహెచ్ ప్రసాద్ రావు తెలిపారు. బ్లాక్ బెల్ట్ కేటగిరిలో సిహెచ్ ప్రశాంత్ కుమార్ జూనియర్ కేటరిగిరిలో పి చిన్నమ్మదు, బి. గణేష్, పి మధం సుమంత్ లు ఎంపిక య్యా రు. వీరు పతకాలు సాధించాలని సంస్థ ఛైర్మాన్ పి.ఎస్ పట్నాయక్ ప్రెసి డెంట్ వెంకటరమణ హాస్పిటల్ ఎమ్‌డి ఏ దీపక్ కోచ్ ప్రశాంత్‌కుమార్ కోరారు.

గొట్టిపల్లి పాఠశాలలో అమ్మకు వందనం



ఆనందపురం, న్యూస్‌లీడర్ : గొట్టిపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులు తమ తల్లులకు కాళు కడిగి పాదాభి వందనం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాంబాబు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతు తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలు కలిగివుండాలన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 16 వినతులు



డాబాగార్డెన్స్, న్యూస లీడర్: దాదాపు నెల రోజుల తర్వాత నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 16 ఫోను కాల్స్ ద్వారా వినతలు అందాయి. సోమవారం జరిగిన డయల్ యువర్ కలెక్టరుకు జాయింట్ కలెక్టర్ సృజన, కలెక్టర్ 2 సిరి, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ కాల్స్‌కు సమాధనాలిచ్చారు. అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయితీ నుండి అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామం నుండి మరుగుదొడ్లు కావాలని ఫోన్‌కాల్స్ రావడం విశేషం. 16 ఫోన్ కాల్స్‌లో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి సం బంధించినవి 3, జిల్లా విద్యాశాఖాధికారికి 3, జీవిఎంసీకు 3, ఆర్‌డబ్ల్యూ ఎస్‌కు సంబంధించినవి 2, రెవెన్యూ శాఖకు 2, మిగిలిన శాఖలకు 4 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార్లు, జిల్లా కలెక్టర్, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
మంగళవారం 23-1-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

ఉ.షష్ఠి సా. 4:40వరకు
ఉత్తరాభాద్ర ఉ. 7:59 వరకు
వర్జ్యం రా. 8:10 నుండి 9:49 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము: రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా: మ. 2-42 నుండి 4-24 వరకు

కొత్త చిక్కుల్లో ఆప్

వివాదాలూ, ఘర్షణలు ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కొత్త కాదు. కానీ ఈసారి కేంద్ర ఎన్నికల సంఘం రూపంలో వచ్చిన సంక్షోభం వాటన్నిటినీ మించిపోయింది. అయన ప్రభుత్వం పార్లమెంటరీ సెక్రటరీలుగా నియమించిన 20మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సిఫార్సు తోనే షాక్ తిన్న అయన ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభిం చకపోవడం మరో షాక్. 70మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో 65మంది బలం ఉన్న కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఈ చర్యవల్ల వెనువెంటనే ఏర్పడగల ముప్పేమీ లేకపోవచ్చు. కానీ ఎన్నికల సంఘం సిఫార్సును రాష్ట్రపతి ఆమోదిస్తే, దాన్ని న్యాయస్థానాలు సబ బేనని తేల్చి చెబితే వచ్చే సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ఆ ఇరవైచోట్లా మళ్లీ ఉప ఎన్నికలు నిర్వహిస్తే, అందులో మెజారిటీ సీట్లు తిరిగి సాధించలేకపోతే ఏమైనా ఐర గొప్పు. ఆ సంగతలా ఉంచి ఎన్నికల సంఘం సిఫార్సులోని సహేతుకతపై కూడా విమర్శలు రాక తప్పదు. ఆప్ ప్రభుత్వం 2015 మార్చి 13న చేసిన ఈ నియామకా లను ఆ మరుసటి సంవత్సరం సెప్టెంబర్‌లో ఢిల్లీ హైకోర్టు చెల్లుబాటు కావంటూ కొట్టేసింది. కోర్టు కొట్టేశాక ఇక ఫిర్యాదు స్వీకరించడమేమిటని ఆప్ అభ్యంతరపె ట్టినా ఎన్నికల సంఘం ఖాతరు చేయలేదు. ఆ కొన్నాళ్లపాటూ 'లాభదాయక పదవుల్లో' ఉన్నారు గనుక విచారణ జరుపుతామని చెప్పింది. వాస్తవానికి 'లాభదాయక పదవులు' అనే మాటను ఏ చట్టమూ నిర్వ చించడం లేదు. అయితే చట్టసభల సభ్యుల అనర్హతను నిరోధించే చట్టం ఉంది. అందులో అన ర్హత పరిధిలోనికి రాని ప్రభుత్వ పదవులేమిటన్న వివరాలు మాత్రమే ఉన్నాయి. రాజ్యాంగంలోని 102వ అధికరణ పార్లమెంటు సభ్యుల అనరత గురించీ, 191వ అధికరణ అసెంబ్లీ సభ్యుల అనరత గురించీ మాట్లాడుతున్నాయి. 103(2) అధికరణ ప్రకారం చట్టసభల సభ్యులపై అనరత వేటు విషయంలో తుది నిర్ణయం రాష్ట్రపతిదే. అయితే అయన ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని దాని అధారంగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆ అధికరణ నిర్దేశిస్తోంది. 1982లో అన్నా డీఎంకే ఎంపీ ఆర్. మోహనరంగంను అప్పటి ఎంజీఆర్ ప్రభుత్వం ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా నియమించినప్పుడు అయన రాజ్యసభ సభ్యత్వం పోయింది. ప్రముఖ నటి జయాబచ్చన్ రాజ్యసభ సభ్యురాలిగా ఉంటూ ఉత్తరప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి మండలి చైర్‌పర్సన్‌గా వ్యవహరించడం చెల్లదని 2004లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం అమె రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఆ నిర్ణయం సబబేనని 2006లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2006లో సోనియాగాంధీ జాతీయ సలహా మండలి చైర్‌పర్సన్‌గా వ్యవహరించడంపై అభ్యంతరాలొచ్చినప్పుడు అమె అటు మండలి పదవికీ, ఇటు లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో పోటీచేసి నెగ్గారు. నిర్దిష్టమైన చట్టం లేదు గనుక... ఏది లాభదాయక పదవి, ఏది కాదు అని నిర్వ చించడానికి సర్వోన్నత న్యాయస్థానం వేర్వేరు సందర్భాల్లో ఇచ్చిన తీర్పులే అధారం. ప్రభుత్వం నుంచి జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలు పొందితేనే 'లాభదాయక పదవి'గా పరిగణించాలన్నది ఆ తీర్పుల సారాంశం. మొత్తానికి న్యాయస్థానాల నుంచి సమస్యలెదురవు తున్నా, ఎదురవుతాయని తెలిసినా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పని చేస్తూనే ఉన్నాయి. అధికార పక్షం ఎమ్మెల్యేల్లో మంత్రి పదవులు ఆశించేవారు ఎక్కువ కావడం, రాజ్యాంగం అందుకు పరిమితి విధించడంతో ఎటూ పాలుపోని ప్రభుత్వాలు పార్లమెంటరీ సెక్రటరీ పదవులివ్వడాన్ని పరిష్కారంగా భావిస్తున్నాయి. వాటిపై విమర్శలు వెల్లువెత్తి, ఫిర్యాదులు వెళ్లి ఎన్నికల సంఘం కదలడానికి... న్యాయస్థానాల్లో ఎవరైనా సవాలు చేసినా దానిపై తీర్పు వెలువడటానికి సమయం పడుతుంది గనుక ఈ పదవుల పందేరాన్ని అవసవసరం లేదని ప్రభుత్వాలు భావి స్తున్నాయి. రాజ్యాంగంలోని 164(1ఎ) అధికరణ ప్రకారం మొత్తం అసెంబ్లీ సంఖ్యా బలంలో 15 శాతానికి మించి మంత్రి పదవులు ఇవ్వడానికి వీల్లేదు. ఢిల్లీ అసెంబ్లీ విషయానికొచ్చేసరికి ఇది 10 శాతం మాత్రమే. 2015లో తెలంగాణకు, పశ్చిమ బెంగాల్‌కు పార్లమెంటరీ సెక్రటరీ పదవుల నియామకాల విషయంలో న్యాయ స్థానాల్లో చుక్కెదురైంది. ఇప్పుడు ఆప్ ఎమ్మెల్యేల విషయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లు పాలించే రాష్ట్రాల్లో కూడా అక్కడి ప్రభుత్వాలు సైతం ఇలాంటి నియామకాలు చేశాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌లతోసహా 11 రాష్ట్రాల్లో పార్లమెంటరీ సెక్ర టరీలున్నారు. ఈ విషయంలో వివిధ న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అస్సాం తీసుకొచ్చిన చట్టాన్ని నిరుడు అక్టోబర్‌లో సుప్రీంకోర్టు కొట్టేసింది. అప్పటికి ఆ రాష్ట్రంతోపాటు ఈశాన్యంలోని మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మిజోరం రాష్ట్రాల్లో మొత్తం 93మంది పార్లమెంటరీ సెక్రటరీలు న్నారు. ఆ తీర్పుతో వారందరి పదవులూ ఊడాయి. ఢిల్లీకి సంబంధించినంతవరకూ 1997నాటి ఎమ్మెల్యేల అనరత నిరోధక చట్టంలో మినహాయింపు పొందిన పదవుల జాబితాలో పార్లమెంటరీ సెక్రటరీ పదవి లేదు. అలా లేనంతమాత్రాన ఆ పదవి 'అనర్హత'కు దారితీయదని ఆప్ వాదిస్తోంది. తాము పార్లమెంటరీ సెక్రటరీకి ఎలాంటి జీతభత్యాలు, ఇతర సౌకర్యాలు కల్పించ లేదంటున్నది.



రామతీర్థ
9849200385


సినీ స్వాముల వ్యాపార కళ సమాజానికి నష్ట దాయకం

ఇరవై నాలుగు గంటలు చానెళ్లు నడుస్తూ ఉండాలి అంటే, పాపం చానెల్ యజమాన్యాలు ఏం చేయగలవు? వారికి మంచి సీరియళ్ళు, ఉత్తమమైన సాహిత్య ఆధారమైన ధారావాహికలు, దేశ దేశాల సంస్కృతులు, సైన్స్ ఆధారిత నూతన అవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మారుస్తున్నదీ, భాషల అభివృద్ధి, చానెల్ ద్వారా మాతృభాష, ప్రాచీన చరిత్రలు, కళాకారులు, జీవనోపాధులు, విద్యా కై కొత్త నమూనాలు, సామాజిక సంపద ఎలా అభివృద్ధి చేయవచ్చు, సమాజ నిర్మాణంలో స్త్రీల భాగ స్వామ్యం, ప్రత్యామ్నాయ సినిమా, భిన్న ఇంధన వనరులతో ఎలా ఆధునిక సమాజాలు తమ ఇంధన అవసరాలను తీర్చుకునే దిశగా సాధన చేయాలి, ప్రదర్శనగా బాల బాలికల ప్రతిభ, ఇంకా మంచి టెలీఫిల్మ్ లుగా తీయదగ్గ వేలాది కథలు అన్ని భాషల్లో ఉండగా, నాటక ప్రసారం ద్వారా, ప్రాదేశిక కళలను ప్రోత్సహించవలసి ఉండగా, ఇవన్నీ పట్టకుండా, సినిమా, బ్రేకింగ్ న్యూస్ ల వ్యర్థమైన దాబు, రాజకీయాల వార్తలతే పూర్తి స్థాయి సమయం, కాస్త మిగిలిందల్లా మత పరమైన ప్రోగ్రాములూ, ఇలా భారతీయ టెలివిజన్ చానెళ్లు, దృశ్య విప్లవం వచ్చిన పాతికేళ్లకే పూర్తిగా పతనం అయ్యాయి.

డిజిటల్ తెరలు, రంగుల హడావిడి, అర్థం కాని గోల, స్పష్టం కాని భాష, తప్పుడు ఉచ్చారణ, వీటితో కాలం నెట్టుకురావాలి. తాము చానెల్ యజమానులుగా ఏ కార్యక్రమమూ ఒక సీరియల్, నాటిక, ఒక డాక్యుమెంటరీ ఏమీ ప్రొడ్యూస్ చేయరు. అటువంటి ఖర్చే పెట్టరు. కానీ చానెల్ ఇరవై నాలుగు గంటలూ మోత మోగాలి అంటే , దొరికింది ఒకే ఒక్కటి అది సినిమా రంగం. ఈ చానెళ్ల వల్లనే సినిమా రంగం ఇంత ప్రధాన విషయంగా బతికి ఉన్నది. తెల్లారి లేచిన దగ్గరనుంచి, జిల్లాలో నూతన ఉపాధి కల్పన గురించి ప్రజలను సమాజాన్ని చైతన్యవంతం చేయవలసిన బాధ్య ఉండగా, అది పక్కకు పెట్టి, ఏ సినిమా ఎంతవరకూ వచ్చింది, ఏ నటి, ఏ సినిమాలో ఎంత పాత్ర చేస్తున్నదీ, ఆమెకు, హీరో లకు గల సంబంధాలు ఏమిటి, ఏ నటుడు, ఏ నిర్మాత ఏం చేస్తున్నారు, ఎవరికి పాత కథలు నచ్చ లేదు, అంటూ అన్నీ కోట్లాది రూపాయల మాటలే. ఇవే, పలు ప్రోగ్రాములుగా, కాసేపు పాటలుగా, కాసేపు కామెడీ సీన్లుగా, కాసేపు సినిమా నిర్మాణ విశేషాల కథలుగా, కాసేపు ఫైట్లుగా, నడుపుతూ ఉంటారు.

ఒకప్పుడు సినిమా రంగపు సంచల వార్తలు రాసేందుకు స్టార్ డస్ట్, ఫిల్మ్ ఫేర్, వంటి గౌరవ ప్రదమైన పత్రికలతో బాటు అన్నీ భాషల్లో కూడా, ఈ సినిమా ముచ్చట్లు తెలిపే పత్రికలు వివిధ విలువలతో, నడుస్తూ ఉండేవి. మనకూ రూపవాణి, విజయచిత్ర, వంటి పత్రికలతో కాగడా వంటి సినీ శృంగార వార్తలు రాసే శర్మ గార్లూ ఉండే వారు. సినిమా ప్రభావం సమాజ జీవితంలో ఒక పది, పదిహేను శాతం మాత్రమే ఉండేవి. సినిమా వస్తే, తీరుబడిగా, రోజుకి నాలుగు ఆటలుగా మొదట్లో, తరువాత మూడు ఆటలుగా, యాభై రోజులు ఆడితే, అదొక విజయం, యాభై సెంటర్లలో నూరు రోజులు దాటితే అదొక బాక్సాఫీసు హిట్టు. అవి శత దినోత్సవాల రోజులు. సినిమా నిర్మాణం నుంచి, హాల్ నిర్వహణ వరకూ ఒక గౌరవ ప్రదమైన వ్యాపారం. ఆ నెమ్మది రోజులు పోయి, ఇవాళ సినిమా ఒక హడావిడి వ్యాపారం. దానికి పుట్టిన నెలలు తక్కువ బిడ్డే ఈ టివి చానెల్. ఇది సినిమా మీదే బతుకుతుంది. అందుకే తాము ఏమీ నిర్మాణం చేయకుండా చానెల్ నడపాలి అంటే, సినిమా సంగతులే ఏ చానెల్ కైనా స్థిరస్తులు. అందుకే నెమ్మది మీద ప్రొడక్షన్ , నిర్మాణ దక్షత, సినీ రంగ భిన్న విభాగాల పరిజ్ఞానం అన్నీ తగ్గి పోయాక, పెద్ద పెద్ద ప్రొడక్షన్లు అంటూ, డిజిటల్ గ్రాఫిక్స్ తో సినిమా నడుస్తూ ఉండగా, చానెళ్లలో ఊక దంపుడు తప్ప మరేమీ లేదు. ఈ నిర్మాణ సంస్థల నుంచి వచ్చే ప్రచార నిధుల కోసం, ప్రతి చానెల్ కూడా ఆ సినిమా గురించి చెప్పే మాటలు వింటే, ప్రతి సినిమాకూడా "సూపర్ డూపర్ హిట్టే". అతి విలువ తక్కువ మాటగా ఇది మారి పోయింది.

అసహనం ప్రజల్లో భిన్న వర్గాల్లో కాదు, ఈ సినిమా వర్గాల్లో పూర్తిగా పెరిగిపోయింది. తమ సినిమాను బాగు లేదన్నా, అది వేరే సినిమాకు పోలి ఉందనో, కాపీ అనో, ప్రభావం ఉందనో చెప్పినా, సినిమా కథ ట్రీట్మెంట్ ఎలా కాంప్రమైజ్ అయ్యారో చెప్పినా, వీరు భరించలేరు. తమ సినిమాల గురించే భిన్న వ్యాఖ్యలను భరించలేని వారు, ఇక భిన్న అభిప్రాయాల ప్రజాస్వామ్యంలో ఎలా ప్రయోజనకరమైన పాత్రలు పోషిస్తారు? తాము నంది కమిటీల్లో ఉంది, తామే నంది అవార్డ్ తీసుకోవడం ఈ సినీ వర్గాలకు అభ్యంతరకరంగా అనిపించడం లేదు. సినిమా సరుకు లేకపోతే, చానెళు ఏం చేస్తాయి, ఏం చూపుతాయి అన్నది వారు కూడా ఊహించలేని ప్రశ్న.




రీడింగ్ రూమ్

ఒక సినిమా రివ్యూ ఆ సినిమాలో గల లోపల గురించి రాస్తే వేసే పత్రికలు కూడా, ఇప్పుడీ సింగిల్ విండో సంస్థలుగా , తామే ఒక పత్రిక, తామే ఒక చానెల్, తామే ఒక రాజకీయ మద్దతు దారు, తామే ఒక అవార్డ్ కమిటీ గా మారిపోవడం వలన, పత్రికలకు కూడా, వచ్చే సినిమాల నిజమైన యోగ్యత గురించి ప్రచురించడం, సమాజంలో చర్చ చేయడం ఇష్టం ఉండదు. అలా ఎవరైనా రాసినా, తమకు ఆ సినిమా నిర్మాత నుంచి ప్రకటనలు తగ్గి పోతాయి కనుక తాము ఇటు వంటివి ప్రచురించలేము, అనే అంత స్వార్థంగా వారు తాము పత్రిక ద్వారా సమాజ సేవ చేస్తున్నమంటూనే, ప్రయోజనాల గీతలు గీసుకుని వాటిలోనే ఉంటారు.

తామే, తమ కుటుంబాల వారే తరతరాలుగా నటులు, తామే నిర్మాతలు తామే పంపిణీ దారులు, తామే థియేటర్ యజమానులుగా బలపడుతున్న వినోద వ్యాపార వర్గాల వారికి ఈ ఇరవై నాలుగు గంటల చానెళ్ల భట్రాజు పొగడ్తలు కూడా తోడై, సినిమా రంగం, నిజంగా అతి కొద్ది మంది పెట్టుబడి దారులకు మేలు చేస్తూన్నది. ఏమంటే వ్యాపారం కాబట్టి, లాభాల కోసం తీస్తాము, అని కళను కమర్షియల్ గా వాడుకునే , సినిమా థియేటర్లను తమ గుప్పిట ఉంచుకునే గుత్తాధిపత్య పెత్తనాలు, అలనాడు భూస్వాముల్లా నేడు సినీస్వాములు కూడా చెలాయిస్తున్నా, ఇంకా "కొత్త సినిమా గురూ" అని పరిగెత్తే వారికి కావలసిన అందమైన వేడి వేడి శరీరాలు తెరల పైన పరిచే కొత్త అమ్మాయిల కోసం, మూడు ఫైట్లు, ఆరు పాటల సినిమా కిచ్చిడీ, సందర్భం లేని కథకు కనెక్షన్ లేని కామెడీ ట్రాక్, ఇలా తామే వందల కోట్లు పెట్టి వండాము, ఎవరికి వారే "మాది డిఫరెంట్ లవ్ స్టోరీ, కొత్తగా ఒక పాయింట్ ఉంది, రండి చూడండి" అంటూ చెప్పుకునే, సేల్స్ మెన్ గా మారిపోయారు. వీరికి పక్క వాయిద్యాలుగా పత్రికలు, చానెళ్లు పని చేస్తున్నాయి. కళా రంగ బాధ్యత, జ్ఞానం, క్రమశిక్షణ లేని వారిని, ఇంతలా ఒక సమాజం నెత్తిన పెట్టుకోవడం జరుగుతున్నదీ, ఆ సమాజమే ఎంతో బలహీనమైనది. మనం మన బలం ఎప్పుడు తెలుసుకుంటాము? ఎలా తెలుసుకుంటాము? మనం మరిచిపోయిన ప్రపంచ సినిమా శిల్పి, గొప్ప దర్శకుడు, రష్యా దేశపు సెర్గీయి అయిసెన్ స్టీన్ నూట ఇరవయ్యో జయంతి నాడు, మన సినిమా వ్యాపార నిషా నుంచి బయటపడే రోజులు వస్తాయా ఈ సమాజానికి అని ఆలోచించాలి అందరమూ.

బుద్ధుడు సందేశాలు



అహంకారం ఉన్నచోట సత్యం ఉండదు

నిర్వాణానికి దారి చూపించేవి నాలుగు మహోన్నత సత్యాలు. వాటిని బుద్ధుడు కనుగొన్నాడు. మొదటిది ప్రపంచం దుఃఖమయంగా ఉన్నదనే సత్యం. ఈ దుఃఖానికి వెనుక కారణమొకటి ఉన్నదనేది రెండవ సత్యం. మూడవ సత్యం ఈ దుఃఖాన్ని తొలగించుకోగలమని చెబుతున్నది. దుఃఖ నివారణకు అష్టాంగ మార్గం అనుసరించాలి అంటున్నది నాల్గవ సత్యం. ఇదే ధర్మం. ఇదే సత్యం. ఇదే మతం. బుద్ధుడు ఇలా చెప్పాడు.

అనేక జన్మలుగా సాగుతున్నది నా అన్వేషణ
ఈ బాధామయ పంజరాన్ని నిర్మించింది
ఎవరా అని
ఓ కర్తా! ఇప్పుడు నిన్నునే కనుగొన్నాను
ఇక నాకిది చివరి నివాసం
దీని ఊచలు విరిగిపోయాయి, బంధనాలు
తెగిపోయాయి
కామం మోహం నన్నిక బంధించలేవు
నా హృదయంలో ఇక ఒకటే ప్రశాంతి

అహంకారం ఉన్నది, సత్యం ఉన్నది కాని అహంకారం ఉన్నచోట సత్యం ఉండదు. సత్యం ఉన్నచోట అహంకారం ఉండదు. అహంకారమనేది సంసారంలో అనిత్యమైన ఒక దోషం. అది మనిషినీ విడదీస్తుంది. వేర్వేరుగా చూపిస్తుంది. స్వార్థాన్ని పెంచుతుంది. అసూయాద్వేషాలను కలిగిస్తుంది. సుఖభోగాల కోసం ఆరాటపడటం, ఆర్భాటాలూ ఆడంబరాల కోసం వెంపర్లాడటం-ఇదే అహంకారం. సత్యం అంటే సమ్యక్ అవగాహన. విషయాలను సరియైన విధంగా అర్థం చేసుకొనడం. సత్యం శాశ్వతమైనది. ఎల్లప్పుడూ ఉండేది, అస్తిత్వమంతటిలోను నిజమైనది, నిత్యమైనది ధర్మవల్ల కలిగే ఆనందానుభవమే సత్యం. అహంకారమన్నది ఒక భ్రమ. ఒక మాయ. ఈ అహంకారంనుంచే అన్ని రకాల దోషాలు, పాపాలు, పొరపాట్లు ఉద్భవిస్తున్నాయి. అహంకారం ఒక భ్రమ అని గుర్తించినప్పుడే సత్యాన్ని గ్రహించడం సాధ్యమవుతుంది. అహంభావం నుంచి ఉత్పన్నమయ్యే ఉద్రేకాలన్నింటిని మనస్సు నుంచి పారద్రోలినప్పుడే, మనస్సు నిర్మలమైనప్పుడే, ధర్మాచరణకు దారి దొరుకుతుంది.

దిన ఫలాలు

మంగళవారం -23-1-2018

మేషం: క్లిష్ట సమయంలో ఇతరుల నుంచి సహాయం అందుకుంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. కీలక నిర్ణయాల్లో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

వృషభం: ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులతో ఆనందంగా గడుపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

మిథునం: ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా విజయం చేకూరుతుంది. సన్నిహితుల నుంచి సహాయం లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణాల వల్ల ఆర్థిక లబ్ది పొందుతారు.

కర్కాటకం: రుణ విముక్తి లభిస్తుంది. ఉద్యోగులకు స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రయాణాలలో కొత్తవారితో పరిచయాలు ఏర్పడతాయి. భాగస్వామి సలహా పాటిస్తారు.

సింహం: వృత్తి, వ్యాపారాలలో చెప్పుకోదగ్గ పురోభివృద్ధి ఉంటుంది. కొత్త మిత్రులు పరిచయమవుతారు. వ్యాపారాల్లో కొత్త భాగస్వాములు చేరుతారు. ధనలాభం ఉంది.

కన్య: చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. రాజకీయ నాయకులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలు తలెత్తినా సమసిపోతాయి.

తుల: బంధువులతో తలెత్తిన విభేదాలు సమసిపోతాయి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. కీలక వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటే నష్టం తప్పదు.

వృశ్చికం: దూర ప్రాంతం నుంచి అందిన ఓ సమాచారం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా అవసరానికి ధనం చేతికి అందుతుంది.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు, ఆలోచనల వల్ల సానుకూల ఫలితాలు ఉంటాయి.

మకరం: రుణాలు కొంత మేర తీర్చగలుగుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కదు. మీ కష్టానికి వేరొకరు ప్రయోజనం పొందుతారు. సన్నిహితులతో విభేదాలు సద్దుమనుగుతాయి.

కుంభం: ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఊహించని ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి.

మీనం: కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

ఆరోగ్యం

మనకు మాంసకృత్తులు చాలా అవసరం. ఇవి మన శరీరానికి కావాల్సిన శక్తిని అందజేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల పొట్ట నిండిన భావన కలుగుతుంది. అసలు మాంసకృత్తులు తీసుకోవడం వల్ల మనకు ఎలాంటి మేలు జరుగుతుందంటే...

- భోజనంలో పిండి పదార్థాలతోపాటు మాంసకృత్తులను సరైన పరిమాణంలో తీసుకోకపోవడం వల్ల ఆకలి త్వరగా వేస్తుంది. కారణం పిండి పదార్థాలు త్వరగా జీర్ణమవుతాయి. దాంతో తీపిపదార్థాలను తినాలనే కోరికా పెరుగుతుంది. కాబట్టి రెండింటిని తగిన మోతాదులో తీసుకోవాలి.
- ఏదైనా దెబ్బలు తగిలితే త్వరగా నయం కావు. కారణం కొత్త కణాలూ, కణ జాలం, చర్మం ఏర్పడాలంటే తగినన్ని మాంసకృత్తులు అందకపోవడమే.
- మాంసకృత్తులు సరిగా తీసుకోకపోవడం వల్ల బలహీనంగా మారడమే కాదు ఆరోగ్యపరంగా కూడా సమస్యలు ఎదురవుతాయి.
- జుట్టు రాలకుండా ఉండలన్నా, చర్మం ఆరోగ్యంగా కనిపించాలన్నా ఈ పోషకం చాలా అవసరం.
- తరచూ జలుబూ, జ్వరం లాంటివి తగ్గకపోవడం కూడా తెల్ల రక్త కణాల లోపం ఏర్పడి, రోగనిరోధకత తగ్గుతుంది. మాంసకృత్తులతో తెల్లరక్తకణాల ఉత్పత్తి పెంచుకోవచ్చు.



మాంసకృత్తులు కావాల్సిందే!

- పాలూ, పెరుగూ, చీజ్, గుడ్లూ, మాంసం, చేపలూ, ఎండుఫలాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మన శరీరానికి కావాల్సిన మాంసకృత్తులు అందుతాయి.

చరిత్రలో ఈరోజు 23



1863 : భక్తి సంజీవని మాసపత్రిక సంపాదకుడు, ధర్మసమాజ స్థాపకుడు వావిలికొలను సుబ్బారావు జననం (మ.1939).

1890 : ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు హిల్డా మేరీ లాజరస్ జననం (మ.1978).

1911 : హైదరాబాదు తొలి మహిళా మేయరు, సంఘ సేవిక జానంపల్లి కుముదినీ దేవి జననం (మ.2009).

1926 : శివసేన పార్టీ వ్యవస్థాపకుడైన బాల్ థాకరే జననం (మ.2012).

1972 : స్వాతంత్ర్య సమరయోధుడు, శాసనసభ్యుడు కె. అచ్యుతరెడ్డి మరణం (జ.1914).

1978 : ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు హిల్డా మేరీ లాజరస్ మరణం (జ.1890).

1989 : ప్రఖ్యాత చిత్రకారుడు సాల్వడార్ డాలీ మరణం (జ.1904).

1897: నేతాజీ సుభాష్ చంద్ర బోసు కటక్ ఒరిస్సా లో జననం (మ.1945). ప్రసిద్ధి భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖుడు. 'నేతాజీ' సుభాష్ చంద్రబోస్ (జనవరి 23, 1897) అతను గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చు నని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మంరణంపై పలువురు భిన్నాభి ప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరి పోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించబడ్డాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణ వకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు.

తిరుమల చరితామృతం

గుంటూరులో ఏదో ధర్మరక్షణ పని మీద వెళ్లిన ప్పుడు శ్యామలానగర్‌లో అమ్మవారి ఆలయం కొత్తగా కట్టారని, అక్కడ సంప్రదాయంగా హోమాలు వగైరా చేస్తారని విని చూడటానికి వెళ్లాను. అక్కడ ఆమంచి సుధాకరశాస్త్రిగారితో పరిచయం అయింది. కోటి రూపాయల వ్యయంతో ఆలయం కట్టించిందీ ఆయనే. మంచి జ్యోతిష్యుడు, నాడీగ్రంథాల పరిచయం గలవాడు. శాస్త్ర విషయాలు అధ్యయనం చేసినవాడు. ఆయుర్వేదంలో మంచి ప్రవేశం ఉంది. కాల సర్పదోషం మీద పరిశోధన చేసి పీహెచ్‌డి సంపాదించాడు. ఆంగ్లంలో మంచి ప్రావీణ్యం.... కంప్యూటర్ వాడకంలో నిష్ణాతుడు. ఇలా ప్రాచీన శాస్త్ర పరిజ్ఞానంతో పాటు ఆధునిక విద్యాజ్ఞానమూ వుండడంతో, ప్రాచీన విజ్ఞానాన్ని ఆధునిక పరిజ్ఞానంతో సమన్వయం చేయగల సామర్థ్యం సంపాదించాడు. జ్యోతిష్యం, యజ్ఞయాగాదులలో ప్రావీణ్యం, నాడీశాస్త్రం తెలియడంతో ఆయనను కలిసి సలహాలు తీసుకోవడానికి చాలా మంది ధనికు లు, రాజకీయ నాయకులు, సినిమావాళ్లు రావ డంతో అలా సంపాదించిన దానితో కోటి రూపాయలు పెట్టి అమ్మవారికి శ్యామలానగర్‌లో పెద్దగుడి కట్టించి, పక్కనే తనకొక ఇల్లు కట్టుకొని కాలక్షేపం చేస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నా శాస్త్ర గ్రంథాల అధ్యయనం మానలేదు. అలా నిశితంగా గ్రంథాలు పరిశీలిస్తుంటే, మన పూర్వికుల విమానశాస్త్ర విజ్ఞానం గురించి ఆసక్తి కలిగింది. ఎన్నో గ్రంథాలు, ముఖ్యంగా భరద్వాజ మహర్షి రచించిన విమానకల్పం లాంటివి చాలా ఆకర్షించాయి. అలా అధ్యయనం చేసి తానే ఒక భారతీయ విమాన శాస్త్రం అన్న పరిశోధన గ్రంథాన్ని రచించి, ప్రచురించారు. దానికి శాస్త్రజ్ఞుల నుండి, పండితుల నుంచి మంచి ఆదరణ లభించింది.

ఇలా అధ్యయనం చేస్తున్న రోజుల్లో ప్రత్యేకంగా విమానశాస్త్రం అధ్యయనంలో శాస్త్ర గ్రంథాల్లో, ఆ రోజుల్లో వారు వాడిన లోహాలు, చాలా తేలిక గలవి, విపరీతమైన వేడి తట్టుకొనగలవి, స్వచ్ఛమైనవి రకరకాల లోహాల ప్రసక్తి వచ్చినప్పుడు, ఈయన ఆ విషయాలపై గ్రంథాలు సేకరించి, ఆ రోజుల్లో ఎలా అటువంటి లోహాలు తయారుచేసేవారో,

సుధాకర్ శాస్త్రి కృషి మరువలేనిది



ఏయే రసాయనాలు, వసరులూ వాడేవారో అన్న విషయాల మీద చాలా ఆసక్తితో పరిశోధనలు మొదలుపెట్టాడు. అలా మొదలైన వ్యాపకం, ఆయన ఇతర వ్యవహారాలు తగ్గించుకొని ఇంట్లోనే చిన్నపాటి రసాయనశాల స్థాపించుకొని, సొంత డబ్బు ఖర్చు పెట్టుకొని పరిశోధనలు ప్రారంభించి, తెలిపిన శాస్త్రజ్ఞుల దృష్టిలో ఫలితాలు చూపిస్తూ చాలా కృషి చేశారు. అలా దాదాపు 10 సంవత్సరాలు, లక్షల సొంత ధనం ఖర్చు పెట్టి పరిశోధనలు గుంటూరులో వుంటూనే సాగించాడు. తనకు పరిచయాలున్న శాస్త్రవేత్తలతో సంప్రదించి, పరిశోధనలలో వచ్చిన లోహాలు పరీక్షలకు పంపి తంటాలు పడేవారు. ఒక వైపు ఖర్చు, రెండవవైపు ఆలస్యం. శాస్త్రజ్ఞులు అంత అందుబాటులో వుండరు. పరిశోధనలో సాధించినవి శాస్త్రపరంగా విశ్లేషించ డానికి ఇబ్బందులు, ఇవన్నీ తట్టుకుంటూ, కేంద్ర శాస్త్రీయ విభాగంనుంచి ఒక ప్రాజెక్టు కూడా సంపాదించారు. ఆ ప్రాజెక్టు ఇచ్చేటప్పుడు, ఈయన ఒక ప్రభుత్వ శాస్త్రీయ సంస్థతోనూ, ఇంకొక మద్రాసు ఐఐటి లోహ విభాగంతోనూ, భాగస్వాములుగా పనిచేయాలన్న నిబంధన ఉంది. రకరకాల ఇబ్బందులు వచ్చినా, ఆ ప్రాజెక్టు పూర్తిచేసి, ఆశాజనకమైన ఫలితాలు రప్పించారు. దీనితో కొంత ఆత్మస్థైర్యం పెరిగి, తనవంతు కృషి చేస్తూ, ప్రభుత్వ శాస్త్రీయ విభాగం నుంచి ఇంకొక ప్రాజెక్టు సాధించగలిగారు. కానీ అందరికీ ఒక పెద్ద ఇబ్బంది. ఈయనుండేది గుంటూరులో. చేస్తున్న పరిశోధన ఆయన ఇంట్లోనే. శాస్త్రజ్ఞులకు అక్కడకు వెళ్లటానికి అంత వెసులుబాటు కాని, వ్యవధికాని లేవు. దాంతో హైదరాబాదులో ఈ కార్యక్రమాలు చేస్తే అందరికీ సానుకూలం... అంతేకాక, హైదరాబాదులో చాలా శాస్త్ర ప్రయోగశాలలు, పరిశోధన సంస్థలు, రక్షణశాఖకు సంబంధించిన ప్రయోగ శాలలు వున్నాయి. కనుక, ఎప్పటికప్పుడు శాంపిల్స్ పరీక్ష చేసుకోవచ్చు. శాస్త్రజ్ఞుల సలహాలు తీసుకోవచ్చు అన్న ఆలోచన వచ్చింది. తను ఇంతవరకు తన సంపాదనతో, ఆలయం ఖర్చులు భరించడం, కుటుంబ పోషణ చేసు కోవడం, ఈ పరిశోధనలు ఇతర వ్యాపకాలతో పాటూ చేసు కుంటూ వుండటం, ఈ పరిశోధనలపై చాలా ఆసక్తి, ఏదో కనిపెట్టగలమన్న తహతహ ఉన్నా, తన మకాం హైదరాబాదుకు మార్చాలంటే, ప్రాజెక్టులో ఆర్థిక వనరులు ఏమీ చూపించలేదు. తన ఆలయం, కుటుంబం ఖర్చులు ఎలా భరించాలి, ఈ పరిశోధనలో పూర్తిగా పడితే, తన ఆదాయం వుండకపోగా ఖర్చులు పెరిగే అవకాశం... మంజూరు అయిన ప్రాజెక్టులో ఆర్థి కంగా వెసులుబాటు లేదు. పైగా కొత్త ప్రాజెక్టులు వస్తాయన్న నమ్మకం లేదు. కానీ తను పది సంవత్సరాలు చేసిన శ్రమ ఇప్పుడు కార్యరూపం దాల్చి, ఫలితాలు వస్తుండటమే కాక, శాస్త్రజ్ఞులు తన పరిశోధ నలను, ఆసక్తితో ఆదరించడం మొదలుపెట్టారు.

సంచలన వార్తాపత్రిక **లీడర్** అనకాపల్లి

విశాఖపట్నం

మంగళవారం 23-1-2018

కారెం శివాజీ వ్యాఖ్యలు హాస్యాస్పదం: ఎస్సీసెల్ అధ్యక్షుడు నూకరాజు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: దళితులంతా టీడీపీలోకి రావాలని కారెం శివాజీ పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని పట్టణ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడి నూకరాజు అన్నారు. దళితులను విడదీసి రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి కారెం శివాజీ కొమ్ముకాయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైన అటువంటి ప్రకటనలు మానుకోవాలని నూకరాజు సూచించారు.

కార్మికుల జీవితాలతో ఆటలాడడం తగదు

ఆందోళనకు దిగిన వీవీ రమణ సుగర్స్ ఉద్యోగులు



తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ముందు ధర్నాచేస్తున్న దృశ్యం

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్: తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నవారి జీవితాలతో ఆటలాడుతూ వారిని రోడ్డున పడవేయడం మంచి పరిణామంకాదని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడంపై వీరంతా సోమవారం ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ గేటుముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30ఏళ్లుగా ఇదే ఫ్యాక్టరీలో పనిచేస్తూ వస్తున్నారని, 42 నెలలుగా జీతాలుకూడా లేకుండా అప్పులుచేసి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం కార్మికులనేకాకుండా న్యాయవ్యవస్థలనుకూడా మోసం చేస్తుందన్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించి తరవాత బయటకు పంపిని అందరూ ఆమోదించేవారన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులంతా ఈ ఫ్యాక్టరీ విషయంలో చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని, ప్రజలపక్షాన ఉండే నాయకులైతే వీరు వారి పదవులకు రాజీనామాచేసి ప్రజలతోపాటు పోరాడాలని కోరారు. శాంతియుతంగానే ఆందోళన నిర్వహిస్తున్నామని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే అన్నివర్గాల నుంచి తీవ్ర ఆందోళన వస్తుందని హెచ్చరించారు. బాబువస్తే జాబు వస్తుందని హామీ ఇచ్చి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ఈ విషయంలో కలుగజేసుకొని సమస్యను పరిష్కరించకపోతే తమ ఇళ్లను ముట్టడించే కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం ఫ్యాక్టరీ నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ముందుగా కార్మికుల సమస్యలపై ఆర్డీవో సూర్యకళకు వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కాంట్రాక్టు కార్మికులకు అండగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, కనిశెట్టి సురేష్‌బాబు, పెంటకోట జగన్నాథం, ఎ.బాలకృష్ణ, బుగిడి సూరఅప్పారావు, సూరికొండ మాణిక్యాలరావు, దదరం నాగేశ్వరరావు, పెద్దాడ రామశంకర్, మరిపల్లి శోభ, వీవీ నర్సింహారావు, పైల ముత్యాలయ్య, కర్రి కూర్మారావు, వీవీ సత్యనారాయణ, డీఆర్ కోటేశ్వరరావు, ఆళ్ల గణేష్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, సీహెచ్ రామకృష్ణ, కొప్పిలి రాము, గంట్ల అప్పారావు, భీమిశెట్టి రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

24న రథసప్తమి మహోత్సవం



సూర్యనారాయణమూర్తి కళ్యాణం జరుగుతున్న దృశ్యం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: ఈ నెల 24న జరగనున్న మండలంలోని రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ మూర్తి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నిధుల నుంచి మంజూరుచేసిన 20లక్షల రూపాయల తో నిర్మించిన భక్తుల సౌకర్యార్థం నిలయం రాష్ట్ర మంత్రులు గంటా శ్రీనివాసరావు, చింతకాయల అయ్యన్న పాత్రుడుల చేతులమీదుగా ప్రారంభించ బడునని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొణతాల బాబూరావు అన్నారు. అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిధులతో నిర్మించిన అవంతి అనంద నిలయం ప్రారంభించబడుతుందన్నారు. అంతేకాకుండా ఆలయంవద్ద అదనపు వసతులకు స్థానిక ఎమ్మెల్యే పీలా తండ్రిగారైన స్వర్గీయ పీలా మహాలక్ష్మినాయుడు, కాంతమ్మల జ్ఞాపకార్థం పీఎంఎల్ ట్రస్టు నుంచి 2 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. మరో 20లక్షల రూపాయలు ఎమ్మెల్యే పీలా నిధులతో భక్తుల సౌకర్యార్థం సులాభ్ కాంప్లెక్సును నిర్మించడం జరిగింద ని ఆయన తెలిపారు. అలాగే సోమవారం సూర్యనా రాయణమూర్తి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి కోటేశ్వరరావు, కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు (సేవీ), గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్, గొల్లవిల్లి నర్సింగ రావు, బందారు వెంకటరమణ, బందారు రమణ, అండే తారకేశ్వరరావు, కరణం కొండలరావు, బందారు నాగ సూరి, అండే బాబూరావు, గల్లా జగ్గారావు పాల్గొన్నారు.

రథసప్తమికి ఏర్పాట్లు...

ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డైనమిక్ డ్యాన్స్ హంగామా, బుర్రకథ, గ్రామ దేవతల నృత్య ప్రదర్శన, కేరళా వాయిద్య ప్రదర్శన, అఘోరీల నృత్య ప్రదర్శన, తీన్‌మార్ (డప్పుల ధమాకా), జటకొప్పుల చిడతలు, చిడత భజనలు, చిటికెల భజనలు, సేవలు, తప్పెడుగుళ్ళు, భక్తిరస సంకీర్తన కోలాటం, కూచిపూడి క్లాసికల్ డ్యాన్సు, భక్తిరంజని, ఈరకత్తెల బండి వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

23న సుభాష్‌చంద్రబోస్ విగ్రహ ప్రతిష్ఠ

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట ఎస్‌బీఐ సమీపంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నామని ఎంపీపీ పంచదార్ల లక్ష్మీసూరిబాబులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలు పాల్గొంటారని వారు తెలిపారు.

10 గ్రామాల్లో ధర్మప్రచారం



మాట్లాడుతున్న కన్వీనర్ కొండబాబు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఫిబ్రవరి 5 నుంచి 15వ తేదీ వరకు మండలంలో పది గ్రామ పంచాయతీల్లో ఇంటింటి ధర్మప్రచారం జరుగుతుందని మండల సలహా సమితి కన్వీనర్ మళ్ల కొండబాబు అన్నారు. సోమవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలమంచిలి గ్రామ పాఠశాలలో నిర్వహించిన సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోగల అన్ని గ్రామాల్లో దేవాలయాల్లో రోజువారి భజనలు, ధర్మాన్ని ప్రజలమధ్యకు తీసుకువెళ్లేందుకు ఇంటింటి ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామని దీనికి గ్రామ కమిటీలు, మండల కమిటీలు, మహిళలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కో-కన్వీనర్ జోగారావు, అనకాపల్లి డివిజన్ ధర్మప్రచారక్ ఆదారి గంగాధర్, మండల ధర్మప్రచారక్ రాజాన సత్యనారాయణ, మండల సలహాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

పీలా శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న పార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తనయుడు పీలా శ్రీకాంత్ జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేక్‌కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్‌జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యాలయంలో ఎమ్మెల్యే తనయుడువలె కాకుండా ఒక డాక్టర్‌గా వైద్యాలయంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుయువత అధ్యక్షులు గొర్లి శేఖర్, జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కొణతాల నూకునాయుడు, మళ్ల సంతోష్, కాంద్రేగుల సతీష్, బీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల శ్రీరాములు, బొడ్డపు ప్రసాద్, కర్రి చక్రవర్తి, పెతకంశెట్టి వెంకటరావు, కాంద్రేగుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్ జన్మదిన వేడుకలు



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలు వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి పెద్దాడ రామశంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మామిడిపాలెం ఎంపీయూపీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాల్లో కేక్‌కట్‌చేసి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరిపల్లి శోభ, బొడ్డేపల్లి నాగేష్, కల్లెపల్లి శ్రీను, దిట్టిమ్మ తదితరులు పాల్గొన్నారు.

గంగులమ్మ తీర్థ మహోత్సవం

పరవాడ, న్యూస్‌లీడర్: మండలంలోని మేజర్ పంచాయతీ పరవాడ సంతబయలవద్ద రెడ్డివారి పేరంటాలు గంగులమ్మ తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మభూమి కమిటీ సభ్యులు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గంగులమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

జూదగాళ్ళ అరెస్ట్



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: పలు ప్రాంతాల్లో జూదం ఆడుతున్న 8 మంది యువకుల్ని కంచరపాలెం పోలీస్‌లు అరెస్ట్ చేసారు. ముఖ్యంగా జోన్ పరిధిలో ఉన్న మురళీనగర్, కంచరపాలెం, తదితర ప్రాంతాల్లో యువకుల్లా పేకాటాడుతున్న యువకుల అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.8900 నగదును స్వాధీనం చేసుకొని వారిని చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. తాజాగా నేరస్థుల సమగ్ర సర్వే చేపట్టి, వారి వివరాలను జియోట్యాగింగ్ చేస్తున్నామని... ఎక్కడ, ఎవరు నేరం చేసినా క్షణాల్లో తెలుసుకుంటామన్నారు. రక్షక భటుల నుంచి ఉన్నతస్థాయి అధికారి వరకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భముగా సీఐ అన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: గత ఏడాది నుండి జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సోమవారం పశ్చిమ శాసనసభ్యుడు గణబాబు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా 36, 41, 42, 43 వార్డుల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేపట్టారు. 42 వార్డుకుగాను 79, కార్డులు, 43 వార్డులో 64 కార్డులు, 36 వార్డుకుగాను 56 కార్డులు, 41 వార్డుకుగాను 210 కార్డులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడు అండ వేళలా తెలుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు శరగడం రాజశేఖర్, కామాకుల నాగేశ్వరావు, త్రినాథరావు, టిడిపి నాయకులు కుట్టా కార్తిక్, పెంటకోట అజయబాబు, శరగడం రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా 'అమ్మకు వందనం'



అనకాపల్లి జీవీఎంసీ పాఠశాలలో అమ్మకు వందనం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం కిల్లాడ రాము మాట్లాడుతూ తల్లిని పూజిస్తే దైవాన్ని పూజించినట్టేనని, మన ఎదుగుదలకోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలను చేస్తారని వారిని పూజించుకొనేందుకు ఈ కార్యక్రమం చేపట్టార న్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కేఎస్‌వీ సత్యనారాయణ, కాంద్రేగుల జనార్ధనరావు, కాంద్రేగుల దుర్గాప్రసాద్, పొలమరశెట్టి రమాకాంత్ బాల్జీ, ఎ.నాగేశ్వరరావు, జి.శివరామకృష్ణ, ఎ.నారాయణ రావు, పి.కిషోర్, వి.ఇందిర, ఎస్.స్వర్ణమయి, సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మపాలలో... తుమ్మపాల హైస్కూల్, మండల పరిషత్ సంయుక్తంగా అమ్మకు వందనం కార్యక్రమంలో నిర్వహించారు, దీనిలో భాగంగా ఎంపీపీ కొణతాల వెంకటసావిత్రి పాఠశాల ఆవరణలోగల సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బిడ్డ భవిషత్, శ్రేయస్సు కోసం ఆలోచించేది కేవలం అమ్మేనని అటువంటి మాతృమూర్తిని గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కొణతాల శ్రీనివాసరావు, హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, కామేశ్వరరావు, పాల సంఘం అధ్యక్షుడు బొడ్డేడ రమణబాబు, మాజీ ఎంపీటీసీ దొడ్డి సత్యఅప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే సీతానగరం, వెంకుపాలెం పాఠశాలల్లో సమరసత పౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంగుపాం నాగేశ్వరరావు, సర్పంచ్ ఆదారి అనూరాధ, అనకాపల్లి డివిజన్ ధర్మప్రచారక్ ఆదారి గంగాధర్, జి.తాతారావు పాల్గొన్నారు.

మునగపాకలో... మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లోగల సరస్వతీదేవి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లుల కాళ్లు కడిగి పాదాభి వందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డి.కోటేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్.సీతారామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో... మండలం కేంద్రం అచ్యుతాపురం, అందలాపల్లి హైస్కూల్‌లో అమ్మకు వందనం కార్యక్రమాన్ని హెచ్‌ఎం మోహనమురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి యొక్క గొప్పదనాన్ని పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గోసా అప్పారావు, త్రినాధస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో... మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా బుచ్చిరాజుపేట హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గొర్లి అమ్మాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యహరిప్రసాద్, అచ్చిబాబు, స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్.ఏ.డిలో.. స్థానిక జీవీఎంసీ 43 వార్డ్‌లో 'అమ్మకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమం అంగనవాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పశ్చిమ నియోజవర్గ సాధన సభ్యుడు పి గణబాబు హాజరయ్యే తల్లులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు శరగడం రంజిత్ కుమార్, అంగన్వాడి టీచర్ సుశీల, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

మీ సేవా నిర్వాహకులకు బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి



మాట్లాడుతున్న గణేష్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: మీ సేవా నిర్వాహకులకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మీ సేవా రాష్ట్ర అసోషియేషన్ కార్యవర్గ సభ్యుడు గణేష్ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఏపీటీఎఫ్ భవన్‌లో జిల్లా మీ సేవా నిర్వాహకులతో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011లో మీ సేవా కేంద్రాలు ప్రారంభమయ్యాయన్నారు. ఏడేళ్ల గడిచిన ఆపరేటర్ల కమిషన్ పెంచలేదని, దీనిపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన ప్రయోజనంలేదన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందనలేదని ఆపరేటర్లకు సంబంధంలేని ప్రభుత్వ కార్యక్రమాలు ఉచితంగా చేస్తున్నామన్నారు. కనీసం రోజుకు వందరూపాయలు కూడా గిట్టుబాటుకాని పరిస్థితి నెలకొందని ఇలాగైతే మీ సేవా కేంద్రాలను తామే స్వచ్ఛందంగా మూసివేస్తామని హెచ్చరించారు. అలాగే అధార్‌కార్డుల్లో లోపాలుంటే దానికి తమను బాధ్యులను చేయడం సబబుకాదని ప్రభుత్వపరంగా విచారణ జరిపి మాపై చర్యలు తీసుకోవచ్చన్నారు. జిల్లాలో 500 మీ సేవా కేంద్రాలున్నాయని వీటిలో 29 కేంద్రాలకు మాత్రమే అధార్‌కార్డులు ఇచ్చేందుకు, వాటిలో మార్పులు చేసేందుకు అవకాశం ఉందని కావున ఎటువంటి సంబంధంలేని తమను బాధ్యులనుచేసి మాపై నిందలు మోపడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాయుడు, లోవరాజు, సుధాకర్, పెద్ద సంఖ్యలో మీ సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, వైసీపీ పాలకవర్గాల హయాంలోనే అవినీతి



సమావేశంలో మాట్లాడుతున్న మద్దాల కృష్ణ

మునగపాక, న్యూస్‌లీడర్: కాంగ్రెస్, వైసీపీ పాలకవర్గాల హయాంలోనే ఆర్ఈసీఎస్‌లో సుమారు వందకోట్ల అవినీతి జరిగిందని వినియోగదారుల ఫోరం సభ్యులు, టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షుడు మద్దాల కృష్ణ, ఆర్ఈసీఎస్ విశ్రాంత ఉద్యోగి పెంటకోట ఈశ్వరరావు, ఏవీ సత్యనారాయణలు ఆరోపించారు. మునగపాకలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరిగిన అవినీతిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అప్పటి పాలకవర్గాలు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ అవినీతిలో టీడీపీకి చెందిన ఒక ఎమ్మెల్యే పాత్రకూడా ఉందన్నారు. 2006 నుంచి 2015 వరకు పాలకవర్గంలో కొనసాగిన కాంగ్రెస్, వైసీపీవారే అవినీతికి పాల్పడ్డారని వీరి అవినీతికి అడ్డులేకుండా అర్హతలేని డీఆర్‌వోను సంస్థకు పర్సన్ ఇన్‌ఛార్జిగా నియమించి 40కోట్ల నష్టం చూపించి 70కోట్లతో పునర్‌నిర్మాణపనులు చేసినట్లుగా బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. 2015 తరువాత వైసీపీ పాలకవర్గం దిగిపోయిన అనధికారికంగా వారు సూచించిన పనులే జరుగుతున్నాయన్నారు. దీనిపై బహిరంగ విచారణ జరిపిస్తే నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

ఘనంగా అక్కినేని వర్ధంతి వేడుకలు



అక్కినేని చిత్రపటానికి పూలమాలలువేస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల బస్టాండ్ ఆవరణలో సోమవారం ఉదయం ప్రముఖ నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు నాల్గవ వర్ధంతి వేడుకలు ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అభిమాన సంఘం అధ్యక్షులు మళ్ల సురేంద్ర సారథ్యంలో, మాడుగుల నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షుడు గౌరీపట్టపు వెంకటరావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాడుగుల తహసీల్దార్ లోకవరపు రామారావు, ఎస్ఐ రాజాన ధనుంజయ్, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు కలిసి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలనచిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబులు నాలుగు మూల స్థంభాలని వీరంతా చరిత్రలో నిలిచిపోయే చిత్రాల్లో నటించి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. అలాగే 500 మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మజ్జి రామారావు, పంచాయతీ కార్యదర్శి చదరం రామసత్యనారాయణ, అలమండ సూర్యారావు, కొర్ని దేముడు, గొలజాపు ఈశ్వరరావు, ఎంఎం దాసు, కర్రి రామారావు, మజ్జి కాశీవిశ్వేశ్వరరావు, లక్కిడపు రాజు, అక్కినేని అభిమానలు పాల్గొన్నారు.

ఇకపై రిటైరైన రోజే పీఎఫ్ డబ్బు



అనకాపల్లి: విశాఖ ఉక్కు కర్మాగారంలో పని చేస్తున్న ఉద్యోగులు పదవీ విరమణ చేసిన రోజునే వారి వారి పీఎఫ్ డబ్బుకు సంబంధించిన చెక్కు అందజేసేలా సదుపాయం కల్పించామని ఎస్ఎబిఎఫ్ ట్రస్టీ, ఐఎన్‌టియుసి అనకాపల్లి కన్వీనర్ విల్లూరి మహాలక్ష్మినాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇంత వరకు పీఎఫ్ డబ్బు కోసం విశ్రాంత ఉద్యోగులు రెండుమూడు నెలల పాటు కర్మాగారం చుట్టు తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కార్మికులకు ఆ ఇబ్బంది రాకుండా ఉండేందుకే ఈ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అలాగే 2016-2017సంవత్సరానికి సంబంధించి పీఎఫ్‌పై 0.25శాతం అదనపు వడ్డీ అందిస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే 8.65శాతం వడ్డీకి అదనంగా 0.25శాతం కలిపి మొత్తం 8.90శాతం వడ్డీ ఉద్యోగులకు వస్తుందన్నారు.ఇంత వరకు తమ ట్రస్టు ఎంతో ప్రగతిని సాధించిందన్నారు.అధిక లాభాలు వచ్చే మార్గంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం కల్పించడమే లక్ష్యంగా ఎస్ఎబిఎఫ్ ముందడుగు వేస్తోందన్నారు. ఇదిలావుండగా ఉక్కు ఉద్యోగులకు 20శాతం హెచ్‌ఆర్ఎ మంజూరు చేయించినందుకు గాను గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌కు మహాలక్ష్మినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీపీ గౌరీలక్ష్మికి ఘనసత్కారం



ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: ఇటీవలే మునగపాక ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన దాసరి గౌరీలక్ష్మిని వైసీపీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. మండలంలోని నాగవరం గ్రామంలో జరిగిన అభినంద సభలో వైసీపీ పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త కళ్యాణి, వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మళ్ల నాగసన్యాసిరావు, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా వెంకటసత్యనారాయణ, వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు దాసరి అప్పారావు, గౌరీలక్ష్మిలను ఘనంగా సత్కరించారు.

ఫిష్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: గోపాలపట్నంలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి.గణబాబు ఫిష్ మార్కెట్‌ను సోమవారం ప్రారంభించారు. సుమారు 15 లక్షల ఎస్‌డిపి నిధులతో ఏర్పాటు చేసిన చేపల బజారును ఎమ్మెల్యే ప్రారంభించారు. సుమారు 26మంది చేపల వర్తకులు వ్యాపారం చేసుకొనుటకు వీలుగా ఈ నిర్మాణం చేపట్టామని ఈసందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ చేపల మార్కెట్ ద్వారా ఎన్ఏడి జంక్షన్, గోపాలపట్నం, కొత్తపాలెం, పరిసర ప్రాంతాల సౌలభ్యంగా ఉంటుం దని పేర్కొన్నారు. వ్యాపారస్తులు ఎప్పటికప్పుడు శుచిశుభ్రతతో ఈ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం చేపలు వర్తకులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ రాజా, గొరపల్లి అప్పారావు, స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

కేజేపురంలో నూకాంబిక తీర్థం

మాడుగుల, న్యూస్‌లీడర్: కేజే పురం చెరకు కాటావద్ద ఏటిపట్టి రైతులు, కేజేపురం గ్రామస్థుల ఆర్థిక సహాయ సహకారా లతో సోమవారం నూకాంబిక తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జన్మభూమి సమన్వ యకర్త, పైలా పౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు పాల్గొని అమ్మవారి ఆలయానికి 10వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల్లో రాణించాలని, గ్రామీణ ప్రాంతాలలో తీర్థాలు నిర్వహించి కబడ్డీ పోటీలు, ఎడ్లబండ్ల పందెలే, ముగ్గులు, సైకిల్ స్లో పోటీలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా అన్నారు. అలాగే సుమారు 3వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. తీర్థంలో జరిగిన ఎడ్లబండ్ల పోటీలకు 7వేలు, కబడ్డీ పోటీలకు 6వేలు, సైకిల్ పోటీలకు 1200, ముగ్గుల పోటీలకు 1200 రూపాయలు ఏటిపట్టి రైతుల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

లాఫింగ్ క్లబ్ అధ్యక్షునిగా మళ్ల సురేంద్ర



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి లాఫింగ్ క్లబ్ అధ్యక్షునిగా మళ్ల సురేంద్ర ఎన్నికయ్యారు. గవరపాలెం పార్కుసెంటర్ సోదర సంక్షేమ సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సురేంద్రను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి చంద్రశేఖర్, కోశాధికారిగా మళ్ల సూరిబాబు, ఉపాధ్యక్షులుగా బుద్ధ శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా కొమ్మోజు రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులుగా చిత్ర దర్శకుడు నక్కిన త్రినాథరావు, జిగో దర్శకులు సుబ్బు, సలహా సంఘం సభ్యులుగా డీవీ కృష్ణారావు, కె.మురళీకృష్ణ, బి.గంగాధర్, ప్రోగ్రాం కన్వీనర్‌గా భువన్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం బాబాయ్, వినకోట వెంకట బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం సిటీ

26న దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ చేయనున్నట్లు ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విశాఖ బ్రాంచి చైర్మన్ బి. వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీ ఉదయం 10గంటలకు పీఠాపురంలో గల తమ బ్రాంచిలో ప్రేమా ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో కొలతలు తీసుకుంటారన్నారు. మరిన్ని వివరాలకు 9246624286 నెంబర్‌కు సంప్రదించాల్సిం దిగా ఆయన కోరారు.

బూత్ కమిటీలు ప్రధాని మానస పుత్రికలు

ఎంపీ కంభంపాటి హరిబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బీజేపీ తూర్పు, దక్షిణ నియోజకవర్గం శక్తి కేంద్ర ఇన్‌చార్జీల సమావేశం నగర కార్యాలయంలో జరిగింది. నగర అధ్యక్షులు ఎం. నాగేంద్ర అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వి. సతీష్ , కంభంపాటి హరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి రవీంద్ర రాజు విచ్చేసారు. ఈ సందర్భంగా ఎంపీ కంభంపాటి హరిబాబు మాట్లాడుతు నియోజకవర్గంలో ఓటర్ లిస్ట్ అనేది ప్రధాన శక్తిగా అభివర్ణించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో నూతన ఓటర్లను గుర్తించి వారికీ ఓటు హక్కు నమోదు చేయించాలని సూచించారు. ఈ విధం గా ప్రజలు యొక్క మద్దతు దొరుకుతుందన్నారు. రవీంద్ర రాజు మాట్లాడు తు పోలింగ్ బూత్ కమిటీ లో మహిళల కు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు. పోలింగ్ బూత్ కమిటీ లు నరేంద్ర మోదీ, అమిత్ షా మానస పుత్రికలుగా అభివర్ణించారు. పోలింగ్ బూత్ స్థాయిలో బలోపే తం చేసి ప్రతి నాలుగు నుండి ఐదు పోలింగ్ బూత్‌లో ఒక శక్తి కేంద్రాలు వెయ్యడం ద్వారా పార్టీని విశాఖ నగరంలో బలోపేతం చేయవచ్చు అని తెలియచేసారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజల క్షేమ సమాచా రాలు తెలుసుకొని ప్రతి పోలింగ్ బూత్‌లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చెయ్యాలి అని అన్నారు. ఎం.నాగేంద్ర మాట్లాడుతు పోలింగ్ బూత్ ప్రతి నాలుగు నుంచి ఐదు పోలింగ్ బూత్‌లకు ఒక శక్తి కేంద్రం వేయడం జరిగిందని వాటికి ఒక ఇన్‌చార్జిని నియమిం చడం జరిగిందన్నారు. శక్తి కేంద్రాలు వెయ్యడం ద్వారా బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి గారు, పివి. నారాయణ రావు, బుద్ధ లక్ష్మీనారాయణ , పార్లమెంట్ కన్వీనర్ జిజి. నాయుడు, ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రవీంద్ర రెడ్డి, నగర కోశాధికారి గోలి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ దుర్గ రాజు, కేశవ కాంత్, కార్యదర్శి దీపికా వివిధ శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు కేటాయిస్తాం

ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



ప్రజాదర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న గణేష్‌కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని అధికారులు మీ ఇంటికి త్వరలోనే సర్వే చేస్తారని ఆందోళన చెందవద్దని భరోసా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హామీ ఇచ్చారు. పేద కుటుంబాలు ఇళ్ల నిర్మించికుంటే ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామ న్నారు. ఆశీపాప వీధిలో రోడ్లు ఆధునీకరిస్తామన్నారు. బుక్కావీధిలో వీధి దీపాలకు మరమ్మతులు చేపడతా మన్నారు. అంగటిదిబ్బలో ట్రాన్స్ ఫార్మర్‌కు రక్షణగోడ నిర్మిస్తారు. ఏవిఎన్ కళాశాల రోడ్డులో పాడైన మురుగు కాల్వలను ఆధునీకరిస్తామన్నారు. గాజులవీధిలో ఉదయం 8 గంటల నుంచి తాగునీరు సరఫరా చేస్తామన్నారు. దయల్ యువర్ ఎమ్మెల్యేలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించారు. జెడిసి చక్రధర్, ఏపీడీ నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

ఏపీ టెట్ శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో పనిచేయుచున్న సిఇడిఎం (మైనార్టీల విద్యా అభివృద్ధి కేంద్రం) వారి ద్వారా ఎపి టెట్ -2018కు దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థులకు 15నుంచి 20 రోజులు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జ నవరి 22 వ తేదీనుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఈ క్రింది జిల్లాల్లో శిక్షణా తరగుతలను ఏర్పాటు చేయుట జరిగింది. ఏపి కింది తెలిపిన కేంద్రా లలో శిక్షణ తీసుకొనగలరు. విశాఖపట్నంలో ఒకటి ఆర్‌టిసి కాంప్లెక్సు దగ్గరలో ఉన్న గాయాత్రి అకాడమి, రెండవది స్టీల్‌ప్లాంట్ దగ్గరలో గల ఇస్లాంపేటలో ఒక కేంద్రం (నిర్వాహకులు సుధాకర్ 9392505662) గుంటూరు జిల్లా, పొన్నూరు రోడ్డులోని, ఆంధ్ర ముస్లిం కాలేజిలో ఒక కేం ద్రం (నిర్వాహకులు పద్మావతి 9885461353) కర్నూలు జిల్లా ఉస్మానియా కాలేజీలో ఒక కేం ద్రం (నిర్వాహకులు ఎం మహబూబ్- 949455961, కడప జిల్లా, ప్రొద్దుటూర ులో మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో ఒక కేంద్రం (నిర్వాహకులు జెబి అల్తాఫ్ 92900 85535, అనంతపురం జిల్లా కదిరిలో, వలిసాహెబ్ రోడ్డులోని సిఇడిఎం స్టడీ సెంటర్‌లో ఒక కేంద్రం, నిర్వాహకులు -అబ్దుల్ మాలిక్ -9849362768, చిత్తూరు జిల్లా, మదనపల్లి, అవెన్యూ రోడ్డులో గల మునిసిపల్ ఉర్దూ హైస్కూల్‌లో ఒక కేంద్రం (నిర్వాహకులు -షాజహాన్ -9393315343), ప్రకాశం జిల్లా, కంబంలో గల గవర్నమెంటు హైస్కూల్‌లో ఒక కేంద్రం (నిర్వాహకులు -అబ్దుల్ సత్తార్ -996613 4739, 20 కిలోమీటర్ల దాటి దూర ప్రాంతం నుంచి వచ్చిన అభ్యర్థులకు స్టైఫండ్ రూ. 1500 మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వారు చెల్లిస్తారన్నారు. ఫోన్ నెంబర్ 0866-2970567, 970545278(వి.ఓ.) ఎపి టెట్2018 దరఖాస్తు చేసుకున్న మైనార్టీ అభ్యర్థులు పైన తెలిపిన కేంద్రాలలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలు



గాజువాక,న్యూస్‌లీడర్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 63వ రాష్ట్ర స్థాయి త్రోబాల్ అంతర్ జిల్లాల పోటీలను మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుతో పాటు ఎమ్మెల్సీలు మాధవ్‌తో పాటుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు 13 జిల్లాలకు చెందిన క్రీడాకారుల పాల్గొన్నారు. ఈ క్రీడల్లో లీగ్ కం నాకౌట్ బేసెస్‌లో ప్రథమ స్థానంలో కడప జిల్లా, ద్వితీయ స్థానంలో చిత్తూరు జిల్లా, మూడవ స్థానంలో కర్నూలు నిలిచాయి. బాలికల్లో ప్రథమ స్థానంలో విశాఖ జిల్లా నిలవగా ద్వితీయ స్థానంలో కడప జిల్లా, మూడవ స్థానంలో కృష్ణా జిల్లాలు నిలిచాయి. మొత్తంగా 232 మంది పాల్గొనగా వీరిలో 104 మంది బాలికలు పాల్గొన్నారు. ముగింపు వేడుకలను పాఠశాల హెచ్‌ఎం అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తెదెపా నాయకులు మాజీ కార్పోరేటర్ పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గాజువాక హైస్కూల్లో మూడురోజుల పాటు 63వ రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడలు జరగడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా చినతల్లి, గంధం శ్రీను, పప్పు రాజారావు, ఎల్‌వి నారాయణ, పిడిలు ఎన్ వెంకటరావు, త్రినాధ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదవారికి సంజీవని



బీమా బాండ్లను అందజేస్తున్న బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ 57వ వార్డు కొండయ్య వలస గ్రామంలో చంద్రన్న బీమా బాండ్లను అర్హులైన పేదవారికి పంపిణీ చేసారు. జన్మభూమి కమిటీ సభ్యులు వద్దాది శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోనే ఆదర్శంగా పేదవారికి ఇంటి యజమాని సాధారణ, ప్రమాదవశత్తు మరణించినా, ప్రమాదాల్లో అంగవైకల్యానికి గురైనా ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు చంద్రబీమ పథకం సంజీవినిలా భరోసా కల్పించడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. జీవనోపాధి కోసం ఇతర జిల్లాలకు వెళ్లే వారు కూడా చంద్రన్న బీమా పథకం ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ.పి.లీలారాణి, స్థానిక టీడీపీ నేతలు బలిరెడ్డి ప్రకాష్, పి.చందు, నెల్లి వెంకటరావు, దాసరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

విమానశ్రయం టెండర్లు రద్దు చేయడం దారుణం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నరసింగరావు

విశాపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ భోగాపురం విమానశ్రయం టెండర్లను రద్దు చేయడం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు అన్నారు. భోగాపురం విమానశ్రయ నిర్మాణంలో పోటీపడిన టెండర్లలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), జిఎంఆర్‌లు పాల్గొన్నాయి. విమానశ్రయ ఆదాయంలో అధిక వాటాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించడానికి ఎఎఐ అంగీకరించడంతో టెండర్ ఎఎఐకు వచ్చింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ. చెప్పి మాట ప్రకారం అమలుచేసే సంస్థకు టెండరురావడం రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగకరం. కాని జిఎంఆర్‌కు టెండరు రాలేదనే బాధతో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం టెండర్‌నే రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి కమీషన్లు ఇచ్చే జిఎంఆర్ కావాలి గాని ప్రభుత్వానికి ఆదాయంలో అధిక వాటాలిచ్చే ఎఎఐని తిరస్కరించడం సరైనదికాదని ఆయన అన్నారు. ప్రజల దగ్గర నుంచి భూములు చౌకగాలాక్కొని 2703 ఎకరాలు ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతున్నది. ప్రభుత్వం వాటా కేవలం నామమాత్రమే. పిపిపి పేరుతో ప్రజలను మోసగించడమే. గత పాతిక సంవత్సరాల నుంచి జరిగిన పిపిపిలన్నీ ప్రైవేట్‌కే లాభించాయి. ప్రజలు భూములిచ్చి త్యాగాలు చేసింది ప్రైవేట్ వారికి అప్పగించి ప్రభుత్వం కమీషన్లు లాక్కొవడానికి కాదని హెచ్చరిస్తున్నాం. భోగాపురం విమానశ్రయం టెండర్లు రద్దు నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేసారు. భవనపాడు పోర్టు అదానికి అప్పగించడం అన్యా యం. శ్రీకాకుళం జిల్లాలోని భవనపాడు పోర్టు ప్రాంతాన్ని ఏకైక టెండర్ పేరుతో అదాని పోర్ట్స్ మరియు ఎస్ఇజెడ్ లిమిటెడ్‌కు అప్పగించడం సరైంది కాదు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) పేరుతో అప్పగించిన పరిశ్రమలన్నీ ప్రైవేట్‌కే ఉపయోగ పడ్డాయి. రైతుల భూములు, మత్స్యకారులను బలవంతంగా తొలగించి భవనపాడు వద్ద అదాని పోర్టుకు అప్పగించడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అదాని కంపెనీ మోసపూరితమైనది. అతి చిన్న కంపెనీ బిజెపి అండతో గుజరాత్‌లో ఈ రోజు భారీ పరిశ్రమగా పెరిగి దేశంలో అన్ని పోర్టులను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నది. ఇటువంటి తప్పుడు కంపెనీలను బిజెపి, టిడిపిలు ప్రోత్సహించడం దేశ,రాష్ట్ర ప్రయోజనాలకే హానికరం. కనుక భవనపాడు పోర్టు టెండరును రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

అలరించిన యే సామ్ మస్తానీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ప్రేమసమాజం ఆడిటోరియంలో జరిగిన యే సామ్ మస్తానీ హిందీ సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పంకాయల తాతాజీ మాట్లాడుతూ మెలోడి క్రియేటర్స్ సినీ సంగీత విభావరి ఎంతో సంతోషాన్ని ఇస్తాయన్నారు. సినీదర్శకుడు దివాకర్ మాట్లాడుతూ హిందీ చిత్రసీమకు సంగీత దర్శకులు ఎస్డీ.బర్మన్, ఆర్డీ బర్మన్ ఆణిముత్యాల్లాంటి గీతాలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవిఎస్.మూర్తి, జి.రామ్‌నారాయణ, సర్కార్, జహంగీర్, వి.శ్రీమన్నారాయణ, ఎం. మాధవరావు, నాగు, వి.రామ్‌కుమార్, శైలజా మెరాజ్, శ్రీదేవి పాడిన పాటలు సంగీత ప్రియులను అలరించాయి

ఉద్యోగులంతా బీమా పాలసీ పొందాలి

జిల్లా బీమా సహాయ సంచాలకులు శ్రీనివాసరావు



ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

.విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా పరిషత్, పోలీస్ శాఖల ఉద్యోగులు, అధికారులు, నాల్గవ తరగతి సిబ్బంది, ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా పాలసీలలు తీసుకోవలసిందేనని జిల్లా బీమా సహాయ సంచాలకులు కెవీ. శ్రీనివాసరావు స్పష్టం చేసారు. జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ, పంచాయతీరాజ్, పోలీస్‌శాఖ, మున్సిపాల్ ఉద్యోగుల సంక్షేమంగా ప్రభుత్వం తరుపున జీవిత బీమా సేవలను అందిస్తున్నామన్నారు. ఉద్యోగులు తమ జీతభత్యాల నుంచి చెల్లిస్తున్న ఏపీజీఎల్ఐ పాలసీ నెంబర్ కేటాయించి బాండు అందజేస్తామని చందాలు పెంచిన వారికి కూడా అదే నెంబర్‌తో అదనపు బాండు అందజేస్తామని ఆయన తెలిపారు. 25సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలు వయసు వరకు ఉద్యోగులంతా బీమా పాలసీ పొందాలని ఆయన సూచించారు. ఉద్యోగులు తమ అభీష్టం మేరకు వారి ఆరోగ్య చరిత్రకు లోబడి బేసిక్ పేలో 20శాతం వరకు ప్రీమియం చెల్లించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఎల్ఐ కార్యాలయం సూపరింటెండెం ట్ రామమోహనరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, మండల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, గంగాప్రసాం రావు, జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

పోదాం పద పోలమాంబ జాతరకు

కోలిన కోర్కెలు తీర్చే గిరిజనుల ఆరాధ్యదేవత శంబర పోలమాంబ



సాలూరు, న్యూస్‌లీడర్: భక్తుల కల్పవల్లి, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన గిరిజనుల ఆరాధ్యదేవత శంబర పోలమాంబ ఉత్సవాన్ని ఘనంగానిర్వమించేందుకు గాను ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్తరాంధ్రా ప్రజలతోపాటు పక్క రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నండి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. ఈ జాతరకు కులమతాలతో సంబంధం లేకుండా ముస్లిం సోదరులు సోదరీమణులు దర్శించుకుంటారు. శంబర పోలమాంబ గ్రామదేవతగా సంక్రాంతి పండుగ ముందు వారం గ్రామంలోకి తీసుకువచ్చి రెండు వారాలపాటు పూజలు నిర్వహిస్తారు. ఆ గ్రామంలో ఉన్నవారికి సంక్రాంతి పండుగ నామమాత్రంగా నిర్వహించి పోలమాంబ జాతర పెద్దదిగా చేసి బంధువులను, స్నేహితులను జాతరకు ఆహ్వానిస్తారు. దేవాలయ చరిత్ర విజయనగరం జిల్లా సాలూరు పట్టణానికి 19 కి.మీ దూరంలో శంబర గ్రామం వద్ద పవిత్ర గోముఖీనదీ తీరాన మూడు వందల సంవత్సరాల కిందట ఆవిర్భవించిన ఈ అమ్మవారు ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవతగా పూజలందుకుంటోంది.

అమ్మవారి చరిత్ర...

భక్తులు చెబుతున్న ప్రకారం ఎస్. పెద్దివలస గ్రామం నుంచి శంబర గ్రామానికి వలస వచ్చిన గిరిజన దంపతులు దీన్ని పెదకాపు అప్పందొర, పోలమ్మల సంతానమైన పోలమాంబ. ఈమె ఎన్నో మహిమలు కనబరిచినట్టు పెద్దలు చెబుతుంటారు. పోలమాంబ వివాహ వయసు వచ్చినప్పటికి పెళ్లి చేసుకోమని తల్లిదండ్రులు విన్నవించినా వినకుండా దాటవేసింది. పురాణాలు తెలుపుతుందేంటంటే పెద్ద వివాహం కానిదే పేరంటాలు కారని నచ్చజెప్పారు. మొధిసా మామిడి పల్లి గ్రామానికి చెందిన గిరిజనుడితో వివాహం నిశ్చయించి పెళ్లి జరిపిందారు. పెళ్లిసమయంలో కూడా పెళ్లికుమారుడితో తాళి కట్టించకుండా పెళ్లి కుమారుడి తాకిన తాళిబొట్టు, పూలదండని పేరంటాలు సాయంతో ఆమె మెడలో వేసుకుంది. పెళ్లయిన తర్వాత అత్తవారింటికి వెళ్లవలసిన ఆమె పల్లకిలో కూర్చుంది పెళ్లి కుమారుడిని గుర్రంపై ముందువెళ్లమని చెప్పింది. అదే ప్రకారం శంబర గ్రామం దాటిన తర్వాత పోలినాయుడు చెరువుదగ్గర పల్లకి దింపాలని కోరింది. పల్లకి దిగిన పోలమాంబ దట్టమైన అడవి లాగ ఉన్నచోటుకి వెళ్లి భూమాత ప్రార్థిస్తునన్ను నీ కడుపులోమన్నది. భూదేవి బీటలుగా విడపోయి ఆమెను కలుకొనగా మొండము ఒక్కటే బయటకు కన్పించగా, ఎంతకి రావటం లేదని ఆమె మేనత్త పొదల్లోకి వెళ్లి చూడగా ఆమె ఆశ్చర్యానికి గురైంది. తనను కూడా నీతోపాటు భూమిలోకి తీసుకుని పోవాలని కోరింది. వెంటనే మేనత్త కూడా భూమిలో కలిసిపోయింది. పల్లకి మోసిన గిరిజనులు ఎంతకి రావడం లేదని వెళ్లిచూడగా మేనత్త, మేనకోడలు భూమిలో కలిసిపోవడం చూసి, వారు భయభ్రాంతులకు గురయ్యారు. వారిని మీరు ఎవ్వరు భయపడాల్సిన పనిలేదు. తన భర్తను, కుటుంబసభ్యులను తీసుకురమ్మని తెలిపింది.. వారు విషయం తెలియజేసి వారిని తీసుకొని రాగానే వారితో నేను గ్రామదేవత పోలమాంబగా అవతరిస్తానని ప్రతి సంవత్సరం పుష్యమాసంలో సంక్రాంతి వెళ్లిన మారు మంగళవారం పండగ చెయ్యాలని తెలిపింది. ఏటా ఈ పండుగ చెయ్యగా లక్షల సంఖ్యలో ప్రజలు దర్శించు కుంటారు. గ్రామ ప్రజల గ్రామ దేవత పండుగ ఘనంగా నిర్వహిస్తారు.

భారీ ఏర్పాట్లు:

శ్రీ శంబర పోలమ్మ గ్రామదేవత పండుగ తొలేళ్ల ఉత్సవం ఈరోజు ఘనంగా జరగనుంది. 23వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం, 24వ తేదీ బుధవారం అనుపు ఉత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు 800 మంది పోలీసు బందోబస్తు, 190 ఆర్టీసీ బస్సులు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పార్వతీపురం ఆర్డీవో సుదర్శన్ దొర, పీవో లక్ష్మీషా, సాలూరు సీఐ సంజీవరావు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. దాదాపు 30 వేల లడ్డూలు ప్రసాదం భక్తులకు అందుబాటులో వుంచడమే కాకుండా జాతరలో పులిహోరా, వాటర్ ప్యాకెట్లు ఉచితంగా అందజేయనున్నారు. ఈ నెల 27వ తేదీన చండీ హోమం, అన్నదాన కార్యక్రమం, 30వ తేదీన అమ్మవారి మారు జాతర జరగనుంది.

రథసప్తమి వేడకకు చురుగ్గా ఏర్పాట్లు



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ తదితరులు

శ్రీకాకుళం,న్యూస్‌లీడర్ : ఈ నెల 24న అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో జరిగే రథసప్తమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్రవేశ ద్వారం బయటకు పోవు ద్వారాలను చెప్పులను విడిచే స్టాండులను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగింది బ్యారికేడ్ల నడక దారి వద్ద కార్పెట్లు, రద్దీ లేకుండా భద్రతా చర్యలు 35 సి.సి కెమేరాలను ఏర్పాటు వృద్ధులు చిన్న పిల్లల తల్లులు, వికలాంగులకు బ్యాటరీ వెహికల్స్, మంచి నీటి సౌకర్యం పరిసరాలను పరిశుభ్రంగా భక్తులకు అన్ని సౌకర్యాలను కలుగ చేసే ఏర్పాట్లు ,పార్కింగ్ ఏర్పాట్లు 23 తేదీ అర్ధరాత్రినుండి స్వామి వారి దర్శనానికి భక్తులకు దర్శనం ఇస్తారు. అరసవల్లి దేవాలయ పరిసరాలు, ఇంద్ర పుష్కరిణి తదితర ప్రాంతాలను జిల్లా కలెక్టరు స్థానిక శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి, సంయుక్త కలెక్టరు కెవిఎస్ చక్రధరబాబు తదితరులతో ఏర్పాట్లను పర్యవేక్షించారు

పశువైద్యుల కొరత తీర్చాలి : లోగీశ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లోగిస రామకృష్ణ

విజయనగరం, న్యూస్ లీడర్ జిల్లాలోని యువతీ యువకులకు పశువైద్యంపై ఉచితం గా శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లొగిశ రామకృష్ణ తెలిపారు. ఆదివారం చిన్న పల్లి వీధిలోని సమాఖ్య కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పశువైద్యుల కొరత తీవ్రంగా ఉందన్నారు. కొన్ని వేల పశు వైద్యులు అవసరం ఉండగా కేవలం వందల సంఖ్యలోనే పశువులకు వైద్యం అందక అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమన్నారు. ప్రభుత్వం పశు వైద్యానికి అరకొర నిధులు మంజూరు చేయడం వలన రైతులు పసువులను కొనుక్కోనే పరిస్థితి దాపరించిందన్నారు. ఈ పరిస్థితినుండి రైతులను ఆదుకుని, పశువులను కాపాడుకోవడానికి పదవ తరగతినుంచి డిగ్రీ చదివే నిరుద్యోగులకు పశువైద్యం, జంతువులకు వైద్యంపై ఆరుమాసాల శిక్షణ కార్యక్రమం ఉంటుంది. శిక్షణ పూర్తి అయిన తర్వాత గ్రామాలలో వారు పశువులకు వైద్యం చేసుకుని జీవనోపాధి పొందవచ్చును. తద్వారా నోరులేని మూగజీవాలకు ప్రాణదాతలుగా జీవించవచ్చన్నారు. ఆసక్తి గలవారు కార్యాలయానికి వచ్చి అప్లికేషన్లు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కేదారిశెట్టి వెంకటరమసత్యనారాయన, కోరాడ లక్ష్మణరావు, తాళాడ సన్నిబాబు తదితరులుపాల్గొన్నారు.

జీడి మామిడిలో పూత దశలో సస్యరక్షణ చేపట్టాలి



విజయనగరం, న్యూస్‌లీడర్: జిల్లాలో గిరిజన ఉప ప్రణాళిక 8 మండలాల్లో జీడి మామిడి సాగును అత్యధిక విస్తీర్ణంలో సుమారు 18,953 హెక్టార్లలో చేపట్టడం జరిగిందని ఉద్యాన శాఖ ఉప సంచాలకులు పి.ఎస్.వి.లక్ష్మి నారాయణ తెలిపారు. మామిడి వలె జీడిమామిడి దిగుబడి కూడా రెండంకెల వృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. జీడి మామిడిలో అధిక దిగుబడి సాధించటానికి పూత సమయంలో తగు సంస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తేయాకు దోమ ప్రభావం వల్ల లేత ఆకులు పూత మాడిపోయి పక్వానికి రాని జీడి గింజలు ముందుగానే రాలిపోవడం జరుగుతుందన్నారు. ఈ దోమ ఉధృత ఎక్కువగా ఉన్నప్పుడు దీని నివారణకు మూడు దఫాలుగా సస్యరక్షణ మందులు పిచికారి చేయాలన్నారు. పూ మొగ్గ దశలో ప్రొఫెనోఫాస్ మందును ఒక లీటరు నీటికి 1.5 మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని, పూత దశలో లామ్డాపై హాలోత్రిన్‌మందును ఒక లీటరు నీటికి 1.5 మిల్లీలీటర్లు కలిపి కొమ్మలు బాగా తడి చేటట్లు పిచాకి చేయాలని, గింజ ఏర్పడే దశలో మళ్ళీ ప్రొఫెనోఫాస్ మందను ఒక లీటరు నీటికి రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసినట్లయితే తేయాకు సమర్థవంతంగా అరికట్టవచ్చాన్నారు.



ఒక్క రూపాయికే చీర

కుమారస్వామి సీఎం కావాలని అభిమాని దాతృత్వం

బెంగళూరు :

మామూలుగానైతే ఒక్క రూపాయికి ఏం వస్తుంది? పిప్పరమెంటు, చాక్లెట్టు, లేదా బిస్కెట్లో వస్తుంది. రూపాయికి విలువ లేని ఈ రోజుల్లో ఒక్కరూపాయికే చీర కావాలా?? అయితే బీదర్‌కు వెళ్లాల్సిందే. చీర కావాలంటే ఓటరు గుర్తింపు కార్డు ఉండాలి. అసలు విషయం ఏమిటంటే బీదర్‌కు చెందిన ఒక చీరల దుకాణం యజమాని చంద్రశేఖర్ జేడీఎస్ పార్టీకి వీరాభిమాని. 2018లో జరిగే శాసనసభ ఎన్నికల్లో జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి విజయం సాధించి తీరాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ ఒక్క రూపాయికి చీర స్కీమును ప్రారంభించాడు. ఈ ఆఫర్ కేవలం 15 రోజులు మాత్రమే ఉంటుందని ప్రకటించడంతో మహిళలు దుకాణం ముందు క్యూ కట్టారు.

తిరుమల వెంకటేశ్వరుడు కలలో చెప్పాడట : దీనిపై షాపు యజమానిని మీడియా ప్రశ్నిస్తే తన అభిమాన నాయకుడు కుమారస్వామి మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే 5 లక్షల చీరలను పంచాలని కొద్దిరోజుల క్రితం తిరుమల వేంకటేశ్వర స్వామి కలలో వచ్చి చెప్పినట్లు చంద్రశేఖర్ తెలిపాడు. ఏడుకొండలవాని ఆదేశాల మేరకే తాను ఒక్క రూపాయికి చీర స్కీమును చేపట్టానన్నాడు. ఈసారి అరుసూరైన తమ నాయకుడు ముఖ్యమంత్రి అయి తీరుతారని చెప్పాడు.

బాసరలో వసంత పంచమి వేడుకలు

జ్ఞానసరస్వతి దర్శనానికి పోటెత్తిన భక్తులు



ముథోల్: బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం వేకువజామున వసంత పంచమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి దర్శనం, చిన్నారులకు అక్షర శ్రీకారాల కోసం వేకువజామున 2గంటల నుంచే భక్తులు బారులు తీరారు. దీంతో అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దర్శనానికి 2గంటలు, అక్షర స్వీకారానికి 4గంటల సమయం పడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మరికొద్దిసేపట్లో ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

టీసీఎస్ నియామకాల్లో 20 శాతం విదేశీయులే

గత ఏడాదిలో 12,700 మంది

ఢిల్లీ:

స్థానికులకు ఉపాధి అవకాశాలు ఇవ్వాలనే డిమాండ్లు ప్రతి దేశంలో పెరుగుతున్నందున, అందుకనుగుణంగా అక్కడి తమ కార్యాలయాల్లో ఆయా దేశస్తులనే నియమించుకునేందుకు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఇందువల్ల వీసా ఇబ్బందులకూ పరిష్కారం లభించినట్లవుతుంది. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రభుత్వాలు వీసా నిబంధనలు కఠినతరం చేసిన సంగతి విదితమే. ఆయా దేశాల్లోని తమ ఖాతాదారులకు సేవలందించేందుకు దేశీయ ఐటీ సంస్థలు కార్యాలయాలు నిర్వహిస్తుంటాయి. వీటిల్లోకి గతంలో దేశీయులనే అధికంగా పంపేవారు. ఇప్పుడు ఆయా దేశాల స్థానికులను నియమించుకుంటున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కూడా ఇదే బాటలో ఉంది. గత 12 నెలల్లో సంస్థ 59,700 మందికి కొత్తగా ఉద్యోగాలివ్వగా, వీరిలో 12,700 మంది విభిన్న దేశాలకు చెందిన వారే. అంటే 20% నియామకాల్లో విదేశీయులకే పోటీచ్చినట్లయ్యింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలోనే 12,534 నియామకాలు జరపగా వీరిలో 3,000 మంది భారతేతరులను, వివిధ దేశాల్లో సంస్థ నియమించుకుందని టీసీఎస్ సీఈఓ, ఎండీ రాజేశ్ గోపీనాథన్ పేర్కొన్నారు. వీరితో కలిపి మొత్తం సిబ్బంది సంఖ్య 3,90,880కి చేరిందన్నారు. విభిన్న నైపుణ్యాలు కలిగిన వారిని అట్టిపెట్టుకునేందుకు సంస్థ ప్రాధాన్యమిస్తుందని వివరించారు.

ఫిబ్రవరి 18న ఆమ్రపాలి పెళ్లి



వరంగల్ :

వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలి పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. 2010 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ అయిన ఆమ్రపాలి ఢిల్లీకి చెందిన 2011 బ్యాచ్‌కు చెందిన సమీర్ శర్మ అనే ఐపీఎస్ అధికారిని ప్రేమ వివాహం చేసుకోబోతున్నారు. విశాఖ జిల్లాకు చెందిన ఆమ్రపాలి ఉత్తరాదికి చెందిన ఈ ఐపీఎస్‌తో గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నారు. ఫిబ్రవరి 18న వీరి పెళ్లి ఢిల్లీలో జరగనుందని సమాచారం. సమీర్ ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతమైన దయ్యూ ఎస్పీగా పని చేస్తున్నారు. ఆమ్రపాలి తండ్రి విశాఖపట్నానికి చెందిన కాట వెంకటరెడ్డి. ఆయన ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఆమ్రపాలి ఐఐటీ మద్రాస్ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం బెంగళూరు ఐఐఎం నుంచి పీజీ డిప్లొమా పట్టా అందుకున్నారు. ఐఏఎస్ కాకముందు జూనియర్ రిలేషన్‌షిప్ బ్యాంకర్‌గా పని చేశారు. 2010లో సివిల్స్ రాసి 39వ ర్యాంక్ సాధించారు. మంచి ర్యాంక్ రావడంతో సొంత రాష్ట్ర కేడర్‌లో ఐఏఎస్‌గా ఎంపికయ్యారు. 2014లో వికారాబాద్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలి అనంతరం మహిళా శిశు సంక్షేమ విభాగానికి మారారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత వరంగల్ అర్బన్ కలెక్టర్‌గా ఆమ్రపాలి 2016 అక్టోబరు 11న బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి పాలనలో తనదైన ముద్ర వేస్తూ వరంగల్‌ను ఓడీఎఫ్(ఓపెన్ డిఫెక్షన్ ఫ్రీ)గా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారు. కేంద్రం నుంచి పలు అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం రూరల్ జిల్లాకు కూడా ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పైకి ప్లాస్టిక్ ఫ్యాక్టరీ తయారు చేసేది బాణసంచా



ఢిల్లీ:

దేశరాజధాని ఢిల్లీలో గత శనివారం చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం ఘటనకు సంబంధించి కీలక నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తర ఢిల్లీలోని బావనా పారిశ్రామికవాడలో గల బాణసంచా కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది సజీవదహనమైన విషయం తెలిసిందే. అయితే ప్రమాదం జరిగిన కర్మాగారాన్ని ప్లాస్టిక్ ఫ్యాక్టరీగా రిజిస్టర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్లాస్టిక్ తయారీ పేరుతో ప్రారంభించిన ఈ భవనంలో అక్రమంగా బాణసంచా ప్యాకేజీ, స్టోరేజీ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన అనంతరం పోలీసులు విచారణ చేపట్టగా.. ఆ భవనాన్ని మనోజ్ జైన్ అనే వ్యక్తి అద్దెకు తీసుకున్నట్లు తెలిసింది. ఆ కర్మాగారాన్ని ప్లాస్టిక్ ఫ్యాక్టరీగా రిజిస్టర్ చేయించిన జైన్.. గత కొన్ని రోజులుగా అక్రమ కార్యకలాపాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాణసంచా తయారీదారుల నుంచి పేలుడు పదార్థాలను కొనుగోలు చేసి ఈ భవనంలో ప్యాకింగ్ పనులు చేపట్టినట్లు తెలిసింది. అంతేగాక.. భవనంలోని చాలా చోట్ల అధిక తీవ్రత గల పేలుడు పదార్థాలను భద్రపరిచినట్లు పోలీసుల విచారణలో తేలింది.

అగ్నిప్రమాదం జరగడంతో ఆ పేలుడు పదార్థాలన్నీ అంటుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యాపించినట్లు పోలీసులు తెలిపారు. కాగా.. ప్రమాదం సమయంలో భవనంలోని ఎమర్జెన్సీ ఎగ్జిట్‌కు తాళం వేయడంతో సిబ్బంది బయటకు రాలేకపోయారు. దీంతో వారంతా సజీవదహనమయ్యారు. ఈ ఘటనపై శిక్షార్హమైన నేరం కింద కేసు నమోదుచేసుకున్న పోలీసులు జైన్‌ను అరెస్టు చేశారు.

2018-19 బడ్జెట్‌లో తగ్గనున్న పన్ను స్లాబ్‌లు, రేట్లు?

ఈవై ఇండియా ట్యాక్స్ కన్సల్టెంట్ సర్వే



ఢిల్లీ:

ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను స్లాబ్‌లు, రేట్లను తగ్గించనుందని, డివిడెండ్లపై ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను రేట్లను యథావిధిగా కొనసాగించే అవకాశాలున్నాయని ప్రముఖ ట్యాక్స్ కన్సల్టెంట్ ఈవై ఇండియా సంస్థ చేసిన ముందస్తు బడ్జెట్ సర్వేలో వెల్లడించింది. అంతేకాకుండా ఉద్యోగులపై పన్ను భారాన్ని తగ్గించేందుకు వీలుగా ఇప్పటివరకు విధిస్తూ వస్తున్న రకరకాల పన్నుల స్థానంలో ఒక స్టాండర్డ్ డిడక్షన్ పన్ను విధానాన్ని అవలంబిస్తే బాగుంటుందని 59 శాతం మంది ఉద్యోగులు భావిస్తున్నట్లు సంస్థ నివేదికలో పేర్కొంది. జనవరిలో నిర్వహించిన ఈ సర్వేలో కేవలం ప్రజల అభిప్రాయాలు మాత్రమే కాకుండా వివిధ సంస్థలకు చెందిన సీఎఫ్‌వోలు, సీనియర్ ఆర్థికవేత్తలు అభిప్రాయాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది.

ఓఎన్‌జీసీ, హెచ్‌పీసీఎల్ మెగా డీల్

ముంబై:

ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ పెట్టుబడుల ఉపసం హరణల వ్యూహంలో మెగా మెర్జ ర్‌కు పునాది పడింది. ముఖ్యంగా 2018 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని చేరుకునే లక్ష్యంలో భాగంగా ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్ లో మెగా డీల్ కుదిరింది. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌లో (హెచ్‌పీసీఎల్) లో ప్రభుత్వం మొత్తం వాటాను కొనుగోలు చేసేందుకు ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ (ఓఎన్‌జీసీ) ఆమోదం తెలిపింది. అంతేకాదు గతంలో ప్రకటించిన 25 వేలకోట్ల రూపాయల ఆఫర్‌ను 35వేల కోట్ల రూపాయలకు పెంచి మరీ ప్రభుత్వ వాటాను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు బోర్డు ఆమోదం లభించిందని ఓఎన్‌జీసీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శశి శంకర్ తెలిపారు. ఈ డీల్ భాగంగా మొత్తం 51.11 శాతం వాటాను కొనుగోలు చేసేందుకు ఓఎన్‌జీసీ అంగీకరించింది. ఇందుకు రూ. 36,915 కోట్లను చెల్లించనున్నామని ఓఎన్‌జీసీ వర్గాలు రెగ్యులేటరీ ఫైలిం గ్‌లో ప్రకటిం చాయి. మొత్తం నగదు రూపంలో జరిగే ఒప్పందం ఈ నెలా ఖరుకు పూర్తికానుందని, ఒక్కో షేరుకు రూ. 473.97 చొప్పున ప్రభుత్వా నికి చెల్లిస్తామని ఓఎన్‌జీసీ తెలిపింది. ఈ డీల్ ప్రభావంతో ఓఎన్‌జీసీ కౌంటర్ భారీగా లాభపడుతోంది. ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో 4.93 శాతం లాభం తో ట్రేడవుతోంది. మరోవైపు హెచ్‌పీసీఎల్ 2 శాతం నష్టపోతోంది.

ఐష్‌కు 'ఫస్ట్‌లేడీ' అవార్డు



ముంబయి:

అందాలరాశి ఐశ్వర్య రాయ్ 'ఫస్ట్‌లేడీ' అవార్డును అందుకున్నారు. శనివారం రాత్రి ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 'ఫస్ట్‌లేడీస్' అవార్డు ప్రదానోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించారు. చిత్రపరిశ్రమలో విజయవం తంగా 20 ఏళ్లు పూర్తిచేసుకున్న మాజీ మిస్ వరల్డ్ ఐష్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో విజయం సాధించిన మొట్టమొదటి మహిళలకు ఈ ఫస్ట్‌లేడీ అవార్డులు అందజేస్తారు.

ప్రముఖ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో జ్యూరీ సభ్యురాలిగా ఎంపికైన ఏకైక భారతీయ నటి ఐశ్వర్య రాయ్. ఇందుకు గానూ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి మేనకా గాంధీ.. ఐష్‌ను సత్కరించారు. 2002 నుంచి ఐష్ ఏటా ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్ వేడుకకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో తొలి మహిళా రిక్షా డ్రైవర్ షీలా దవారే, అతి చిన్న వయసులో పైలట్ అయిన ఆయేషా అజీజ్, కశ్మీర్‌కి చెందిన తొలి మహిళా ఐపీఎస్ అధికా రిణి రువేదా సలామ్‌లతో కలిపి 112 మంది మహిళలు ఈ అవార్డును దక్కించుకున్నారు.

ప్రస్తుతం ఐష్ 'ఫ్యాన్ ఖాన్' చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో అనిల్ కపూర్, రాజ్‌కుమార్ రావ్ కథానాయ కులు. రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

వేములవాడకు పోటెత్తిన భక్తులు



వేములవాడ:

దక్షిణకాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయంలో సోమ వారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. స్వామివారికి మొక్కులు చెల్లించు కునేందుకు భక్తులు బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు చేరుకున్న భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలా డుతున్నాయి. తెల్లవారు జాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ధర్మ గుండంలో పుణ్యస్నా నాలు చేసిన భక్తులు స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కు లను చెల్లించుకుని గర్భగుడిలో దర్శనాలు, ఆలయ ప్రాంగణంలోని శ్రీ సీతారామ చంద్రమూర్తి, అనంత పద్మనాభస్వామి, శ్రీ సోమేశ్వ రాలయంలో దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వసంత పంచమి సంద ర్భంగా ఆలయంలో అమ్మ వారిని ప్రత్యేకంగా అలం కరించి, పూజలు నిర్వ హించారు. ఆలయ ప్రాంగణం లోని గండదీపంలో నూనె పోసి గండాలు పోవాలని మొక్కు కున్నారు. భారీ సంఖ్యలో తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ పరిసరాల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

కేజ్రీవాల్‌కు దేవుడు గుర్తొచ్చాడు

ఢిల్లీ:

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల గురించి ప్రస్తావించారు. 'ఇదంతా దేవుడు చేసిన అద్భుతం. మూడేళ్ల తర్వాత 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని ఆయనకు ముందే అంతా తెలుసు. అందుకే మాకు 70 అసెంబ్లీ స్థానాలకు గాను 67 స్థానాల్లో గెలుపొందే విధంగా చేశాడు. కొంతమంది మాపై కుట్రలు పన్ని మా ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు బనాయించారు. నా మీద సీబీఐ దాడులు కూడా చేయించారు. కానీ ఏమీ లభ్యం కాలేదు. ఇక చివరికి మా పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా చేశారు' అని కేజ్రీవాల్ అన్నారు.



2015 నుంచి 2016 వరకు లాభదాయక కార్యాలయపు పదవులు చేపట్టినందుకు గాను ఆప్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలను శాసనసభ్యులుగా అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఎన్నికల సంఘం రాష్ట్రపతికి ప్రతిపాదన పంపించిన విషయం తెలిసిందే. ఆ ప్రతిపాదనకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదివారం ఆమోదం తెలిపారు. దీంతో మళ్లీ 20 అసెంబ్లీ స్థానాలకు ఆరు నెలల్లోగా ఎన్నిక నిర్వహించాల్సి ఉంది.

పద్మావత్ విడుదలైతే ఆత్మహత్య చేసుకుంటాం

రాజ్ పుత్ యువతులు హెచ్చరిక



'పద్మావత్' చిత్రాన్ని విడుదల చేస్తే, తామంతా ఆత్మహత్య చేసుకుంటామని 1,908 మంది రాజస్థానీ మహిళలు అల్టిమేటం ఇచ్చారు. చిత్తోర్ గఢ్ లో 'చేతావని ర్యాలీ' పేరిట నిరసన ప్రదర్శన నిర్వహించిన మహిళలు, తామంతా 'జౌహార్' (అగ్నిగుండంలో దూకి ప్రాణార్పణ చేయడం)కు సిద్ధమని స్పష్టం చేస్తూ, తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవడం కలకలం రేపు తోంది. వెంటనే ఉన్నతాధికారులు ఈ సినిమాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు.

చిత్తోర్ గఢ్ కోట నుంచి ప్రారంభమైన మహిళల ర్యాలీ, పట్టణ వీధుల్లో సాగింది. ఆపై వీరంతా కలసి జిల్లా కలెక్టర్ ఇంద్రజిత్ సింగ్ వద్దకు వెళ్లి, ఈ మేరకు మెమొరాండం సమర్పించారు. తమ డిమాండ్ ను ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకు వెళ్లాలని వారు కోరారు. వీరనారి రాణీ పద్మి నిని అవమానించేలా సినిమాను తీశారని ఆరోపించిన వారు, ఈ సినిమాను ప్రదర్శించే థియేటర్ల వద్ద సోమవారం నుంచి మూడు రోజుల పాటు ధర్నా లు నిర్వహిస్తామని తెలిపారు. కాగా, తాము 100 సినిమాహాల్స్‌ను సంప్రదిం చామని, వారెవరూ ఈ సినిమాను ప్రదర్శించబోవడం లేదని లిఖిత పూర్వ కంగా తెలిపారని శ్రీ రాజ్ పుత్ కర్ణిసేన ప్రతినిధి వీరేంద్ర సింగ్ తెలిపారు.

ప్రాణం పోయేలోగా లక్ష్యాన్ని సాధిస్తా: కమల్



చెన్నై:

భారతదేశ గొప్పతనాన్ని చాటేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నానని సినీ నటుడు కమల్ హాసన్ తెలిపారు. అభిమాన సంఘాలతో సమావేశమైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా తమిళనాడు నుండి తన రాజకీయ యాత్రకు శ్రీకారం చుదుతున్నానని తెలిపారు. 'నా ప్రాణంపోయేలోగా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తా అనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నారు. దేశభక్తిగల యువత తనతో కలిసి నడిచేందుకు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చేనెల 21 నుండి తన సొంతగడ్డ రామనాథపురం నుండి యాత్రను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు.

స్టీవ్ స్మిత్...టాంపరింగ్ వివాదం



సిడ్నీ:

ఆస్ట్రేలియా క్రికెట్ సారథి స్టీవ్ స్మిత్ బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్నాడు. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన మూడో వన్డేలో స్మిత్ బంతిని టాంపరింగ్ చేస్తూ దొరికిపోయాడు. ఇంగ్లండ్ బ్యాటింగ్ చేసే సమయంలో బంతి అందుకున్న స్మిత్ తన పెదవులకు ఉన్న లిప్ బామ్‌ను బంతికి పూశాడు. ఇది వీడియోలో రికార్డు కావడంతో స్మిత్‌పై విశ్లేషకులు మండిపడుతున్నారు. అయితే మ్యాచ్ తర్వాత నిర్వహించిన పోస్ట్ కాన్ఫరెన్స్‌లో స్మిత్ మాట్లాడుతూ.. తాను ఏ తప్పూ చేయలేదని వాదిస్తున్నాడు. 'అలాంటిదేమీ లేదు. నా పెదవులకు ఉన్న లిప్‌బామ్‌ను బంతికి రాసి నట్లు పలువురు నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. మీరు ఒకసారి వీడి యోను పరిశీలిస్తే నా పెదవులపై లిప్ బామ్ లేదన్న విషయం తెలుస్తుంది' అని స్మిత్ పేర్కొన్నాడు. ఇదిలా ఉంచితే, మూడో వన్డేలో స్లో ఓవర్ రేట్ కారణంగా స్మిత్ మ్యాచ్ ఫీజులో 40 శాతం కోత పడింది. మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా 0-3తో కోల్పోయిన సంగతి తెలిసిందే. మూడో వన్డేలో ఆస్ట్రేలియా 16 పరుగుల తేడాతో ఓటమి చవిచూసి సిరీస్‌ను ఇంకా రెండు వన్డేలు ఉండగానే చేజార్చుకుంది

68వ రోజుకు చేరిన ప్రజాసంకల్పయాత్ర



చిత్తూరు:

ప్రతిపక్ష నాయకుడు, వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 68వ రోజు చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. సోమవారం ఉదయం పానగల్ నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సాగుతున్న జననేత పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. తంగెళ్లమిట్ట, పర్లపల్లి, పల్లమల, కత్తివారి కండ్రిగ, బసవనగుంట, అల్లత్తూర్ క్రాస్, పట్టాభిరెడ్డి గిరిజన కాలనీ మీదుగా రెడ్డిగుంటఐదవ వరకు ప్రజా సంకల్పయాత్ర కొనసాగనుంది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం
మంగళవారం 23-1-2018

మలేషియాలో మకర సంక్రాంతి వేడుక





మలేషియా: మలేషియా తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాలంపూర్‌లో నిర్వహించిన 'మకర సంక్రాంతి వేడుక' అత్యంత ఘనంగా జరిగింది. అక్కడ గల తెలుగువారు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఆహూతులను ఉర్రూతలూగించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ మంత్రిత్వశాఖ సెనేటర్ డాక్టర్ పి.మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మలేషియా తెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు దాతో ఆర్.కాంతారావు ఆకునాయుడు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా తెలుగు



సంస్కృతిని కొనసాగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలుగువాందరితో కలిసి ఇలా ఇంత గొప్పగా మకర సంక్రాంతి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయడంలో మలేషియా తెలుగు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. ఈ వేడుకలు విచ్చేసిన వారందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మలేషియా తెలుగు సంస్కృత సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ ప్రకాష్‌రావు, గోంబాక్ జిల్లా అధ్యక్షుడు జాక్ రావు, తెలుగు ఇంటలెక్చువల్ సంస్థ అధ్యక్షుడు కొణతాల ప్రకాశరావు, మలేషియా తెలుగు ఒకే కుటుంబం సంస్థ అధ్యక్షుడు అప్పన్న, మలేషియా పిరమిడ్ అండ్ స్పిర్టియూల్ అసోసియేషన్ డిప్యూటీ ప్రెసిడెంట్ వాకాడ మణియమ్, మలేషియా తెలుగు ఫౌండేషన్ ఎన్‌జీవో సభ్యులు, తదితర ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





మదర్ థెరిస్సా వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కిశోర్ కుమార్ (రైల్వే) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని దివ్యాంగుల ఆశ్రమంలో గల సుమారు 110మందికి అన్న సమారాధన నిర్వహించారు. అలాగే వారికి అవసరమైన వస్తువులు పంపిణీచేశారు.
- న్యూస్‌లీడర్, హైదరాబాద్

మార్కెట్లో ఆడిక్యూ 5 కారు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : లగ్జరీ వాహనాలను వినియోగించే వాహనదారుల కోసం ఆడి సంస్థ తాజాగా ఆడిక్యూ 5 సెకండ్ జనరేషన్ కారును విశాఖపట్నం మార్కెట్లోకి విడుదల చేసింది. డిజైన్, డ్రైవింగ్ ఎక్స్‌పీరీయన్స్‌ను ఈ సరికొత్త కారు అందిస్తుందని, తెలుగు రాష్ట్రాలో లగ్జరీ వాహనాలకు డిమాండ్ పెరుగుతోందని ఆడి మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి తెలిపారు. గత ఏడాదిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 510 కార్లను విక్రయించామని , ఇందులో 414 కార్లను హైదరాబాద్‌లో, 96 కార్లను వైజాగ్ షోరూమ్‌ల ద్వారా విక్రయించినట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది అమ్మకాల్లో రెండంకెల వృద్ధి నమోదు కావచ్చున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని లగ్జరీ కార్ల మార్కెట్లో తమ వాటా 20 శాతం ఉందని చెప్పారు. రెండో తరం ఆడి క్యూ 5 కారును విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కారు ప్రారంభ ధర 53.25 లక్షల రూపాయలుగా ఉందన్నారు. పాత మోడల్‌తో పోలిస్తే దీని బరువు 90 కిలోలు తగ్గిందని భద్రతా ఫీచర్లను మరింతగా పెంచారన్నారు. పవర్ డెలివరీ 8 శాతం , ఇంధనం సామర్థ్యం 20 శాతం మేర పెరిగిందని తెలిపారు. 7.9 సెకన్ల వ్యవధిలోనే 0-100 కిలో మీటర్లు వేగాన్ని క్యు 5 అందుకుంటుందని, గరిష్టంగా గంటకు 218 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తుందన్నారు. ఆడి పర్చువల్ కాక్‌పిట్, ఎంఎంఐ టచ్ నావిగేషన్, ఎంఎంఐ టచ్ స్మార్ట్‌ఫోన్, ఇంటర్‌ఫేస్, ఫోన్‌బాక్స్, క్యుఐ- వైర్‌లెస్ చార్జింగ్ వంటి ఫీచర్లు కారులో ఉన్నాయన్నారు. ఇప్పటికే తొమ్మిది కార్లకు బుక్కింగ్ జరిగినట్లు చెప్పారు. ఈ కారు గంటకు 218 కిలోమీటర్లు వేగంతో నడవగలదన్నారు. గత సంవత్సరం తెలుగు రాష్ట్రాలో 510 యూనిట్లను విక్రయించామని తెలిపారు. త్రీజోన్ డీలక్స్ ఆటోమెటిక్ ఎయిర్ కండిషనింగ్‌తోపాటు ఎంఎంఐ కంట్రోల్ విత్ టచ్‌ప్యాడ్ వంటి అత్యాధునిక ప్రత్యేకతలు ఇందులో ఉన్నాయన్నారు. ఆడి క్యూ 2009 నుంచి వినియోగదారుల మన్ననలను అందుకుంటోందని ఆడి ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ తెలిపారు.

గుళ్లో పెళ్లి చేసుకున్న భావన



తనను కిడ్నాప్ చేసి లైంగికంగా వేధించారు అని పబ్లిక్ గా మీడియా ముందే బహిర్గతపరిచి మలయాళ హీరో దిలీప్ జైలుకు వెళ్ళేదాకా తెచ్చిన హీరొయిన్ భావన పెళ్లి చేసేసుకుంది. గత ఏడాది నిశ్చితార్థం చేసుకున్న కన్నడ నిర్మాత నవీన్ కు భావనకు త్రిసూర్ లోని ఓ దేవాలయంలో వంద మంది పోలీస్ సెక్యూరిటీ మధ్య నిరాడంబరంగా పెళ్లి జరిగింది. అభిమానుల నుంచి ఏదైనా తాకిడి ముప్పు లాంటి ప్రమాదాన్ని ఊహించిన ప్రభుత్వం అందుకు తగ్గట్టు గట్టి సెక్యూరిటీ ఏర్పాట్లు చేసింది. కేరళ హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న భావన జంట స్థానికంగా ఉన్న ఆడిటోరియంలో పెళ్ళికి వచ్చిన అతిధులకు విందు ఇచ్చారు. అదే సాయంత్రం ఇండస్ట్రీ మిత్రులకు. కుటుంబ స్నేహితులకు లులు కన్వెన్షన్ సెంటర్ లో మరో గ్రాండ్ రిసెప్షన్ ఇవ్వనున్నారు. గత సంవత్సరమే పెళ్లి చేసుకోవాలి అనుకున్నప్పటికీ వివాదం ఇంకా పూర్తిగా చల్లారకపోవడంతో వాయిదా వేసుకున్న భావన చివరికి మిసెస్ అయ్యింది.



తెలుగు సినిమాలు కూడా కొన్ని చేసిన భావన కృష్ణ వంశీ మహాత్మా లో శ్రీకాంత్ సరసన చెప్పుకోదగ్గ పాత్ర చేసింది కాని అది ఆశించినంత ఫలితం ఇవ్వకపోవడంతో కన్నడ వైపు వెళ్లిపోయింది. అక్కడి అగ్ర హీరోలదరి సరసన సినిమాలు చేసిన భావన తమిళ్ లో సైతం అజిత్ లాంటి హీరోలతో చెప్పుకోదగిన సినిమాలు అక్కడ కూడా చేసింది. స్వతహాగా మలయాళీ అయిన భావనకు ఈ రెండు బాషల్లోనే ఎక్కువ గుర్తింపు వచ్చింది. కిడ్నాప్ - లైంగిక వేధింపు గురించి బాహాటంగా చెప్పి నిందితులు కోర్ట్ దాకా వచ్చేలా చేసిన భావన అప్పటి నుంచి బయట కనిపించడం మానేసింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832